నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | సెప్టెంబర్ 06, 2023 | www.navatelangana.com

ఘనంగా మదర్ థెరిస్సా వర్ధంతి



నవతెలంగాణ-వరంగల్

మదర్‌థెరిసా 26వ వర్ధంతి దేశాయిపేట్‌బాబు జగ్జీవన్‌రామ్ జంక్షన్‌లో మేకల సుధాకర్ అధ్యక్షతన ఘనం గా నిర్వహించారు. ముఖ్య అంతిథిగా 13 వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి హాజరై మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మదర్ థెరిస్సా తన జీవితాన్ని ప్రపంచ వ్యాప్తంగా పేదలు, నిరుపేదలకు సేవ చేయ డానికి అంకితం చేసిందన్నారు. అనం తరం సెంటిన రిబాప్టిస్ట్ చర్చి పాస్టర్ రేవ ఆర్.సుభాష్, దేశాయిపేట్ పట్టణపెద్దలు జన్ను సుశీరాజ్, జెసి కోర్నెల్, తెలంగాణా దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్, కొత్తూరి యాకేందర్, తాళ్ల అశోక్, దామెర రమేష్, భాను చరణ్, రాజు ప్రశాంత్, ముజ్జు, రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



నవతెలంగాణ-గీసుగొండ

గ్రామాభివృద్ధికి నిధులుకేటాయించాలని కోరుతూ గంగదేవిపల్లి సర్పంచ్ గోనె మల్లారెడ్డి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధిసంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌లను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రాలు అందజేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా గంగదేవిపల్లిలోని ప్రగతికుంటను రూ.50కోట్లు వెచ్చించి మినిటాంక్ బండ్‌గా ఏర్పాటు చేసి వసతి గృహాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ చైర్మన్ గెళ్ల శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఆయన స్పందిస్తూ సీఎం దృష్టికి తీసుకుపోయి మంజూరయ్యేలా ప్రయత్నం చేస్తామని హామీఇచ్చారని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ పోచంపల్లి ని కలిసి గందేవిపల్లిని ఇప్పటి వరకు 96 దేశాల ప్రతినిధులు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని, మరిన్ని అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు.

పేదలపట్ల చిత్తశుద్ధి ఉంటే ఇళ్ల స్థలాలు, పట్టాలివ్వాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎస్.వీరయ్య





నవతెలంగాణ-మట్టెవాడ

ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాల్సి ఉండగాపేదలంతా ప్ర భుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తుండగా దయా దాక్షిణ్యములేకుండా డోజర్లతో కూల్చేయడం ప్రభుత్వ స్థలాలను ఖాళీ చేయించి నిరాశ్రయుల్ని చేయడం హేయమైనా చర్యని ప్రభుత్వచర్యను ప్రతీ ఒక్కరుఖండించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. మంగళవారం 28వ డివిజన్ హంటర్‌రోడ్ బొందివాగు సమీపంలోని సాయినగర్ కాలనీలో పేదలు గతమూడు నెలలుగా ప్రభుత్వ భూములలో పేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తుండగా ఇటీవల పోలీసులు కూల్చివేయగా సీపీఎం రాష్ట్ర నాయకత్వ బృందం వీరయ్య, టీ.సాగర్, జగదీష్‌ల ఆధ్వర్యంలో భూపోరాట కేంద్రాన్ని సందర్శించి పేదగుడిసెవాసులతో మాట్లాడి గుడిసెవాసులు పడ్డ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభకు భూపోరాట బాధ్యుడు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగావిఫలమైందని సీఎం కేసీఆర్ స్వయంగా చెప్పినటువంటి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందరికీ ఇవ్వలేకపోయారని అదేవిధంగా గృహలక్ష్మి పథకం పేరుతో ప్రజల్ని మభ్యపెట్టే చర్యలు తప్ప నిజంగా పేదలకు ఇల్లుఇవ్వాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదనేది స్పష్టం అవుతుందన్నారు. ఒక్కకుటుంబ భారాలు మోయలేనిస్థితిలో ఉన్న పేదలంతా ఇండ్ల స్థలాలు నిలువ నీడ లేక ప్రభుత్వ సహాయం అందక అనేక అవస్థలు పడుతుంటే ప్రజల్ని పట్టించుకోకుండా ఏళ్ళు గడుపుతున్న ప్రభుత్వ తీరుకుని నిరసిస్తూ ప్రజలే ఎర్రజెండాలు పాతి ప్రభుత్వంతో ఐక్యంగా పోరాడుతూ నివాస స్థలాలు సాధించేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. ఇళ్ల స్థలాలు ఎర్రజెండా నాయకత్వాన రాష్ట్ర వ్యాప్తంగా 63 కేంద్రాలలో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని అంతేగాని పోలీసులతో సహాయంతో ఇళ్ల స్థలాలు కూల్చేయడం హేయమని చర్యని అన్నారు. దీని ప్రతి ఒక్కరు ఖండించాలని అవసరం అయితే ఐక్యఉద్యమాలు నడపాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు దక్కేవరకు ఈ పోరాటాలు కొనసాగుతాయని ప్రజలంతా ఇళ్లస్థలాలు సాధించుకుంటారని పోలీసుకేసులు నిర్బంధాలతో ఏమి చేయలేరని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్ మాట్లాడుతూ పేదలు తమ ఐక్య పోరాటాలతో సాధించుకుంటారని అందుకు ఎర్రజెండావారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ఐక్యపోరాటాల ద్వారానే అన్నిసమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

జగదీష్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ వరంగల్ పోరాటాలు కొత్తకాదని పేదలు పోరాటాలలో వెన్నుచూపకుండా ధైర్యంగాఎదుర్కొంటారని రాజకీయకుట్రలు భూకబ్జాదారుల భయభ్రాంతులకు ప్రజలు వెనక్కితగ్గాలని వారు ఖచ్చితంగా ఐక్యంగాఉండి ఎన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు, ముక్కెర రామస్వామి, మాలోత్ జిల్లా కమిటీ సభ్యులు, కొల్లూరు రమేష్ బాష్పాక సంగీత పులిమటు శివ, మదిపూజ అనిల్, గూడూరు విజయ్ కుమార్, హేమలత రాజేందర్ వీరస్వామి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఉత్తములకు పురస్కారాలు అందించిన మంత్రి, కలెక్టర్



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి మొట్టమొదటి ప్రాధాన్యతను ఇస్తున్నదని సమాజంలో కళంకం లేని గౌరవప్రదమైన వృత్తి ఏదైనా ఉన్నదంటే అది ఉపాధ్యాయ వృత్తి అని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాఠశాల విద్యాశాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలను వరంగల్ డీఈవో వాసంతి అధ్యక్షతన ఉర్సుగుట్ట వద్దనున్న ఆకుతోట కన్వెన్షన్‌హాల్లో మంగళవారం గురుపూజ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ పాఠశాలలో విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శన చేసి అలరించారు. ఉత్తమ ఉపాధ్యాయులగా ఎన్నికైన పలువురు ఉపాధ్యాయులకు పురస్కారాలను అందించిన అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయుల అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత దేశంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లుగా పేర్కొన్నారు. స్వరాష్ట్రం రాకముందు ఇప్పుడు ఉన్న పాఠశాలల పరిస్థితిని చూస్తే ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందని అన్నారు. దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని భావిభారత పౌరులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతారని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవన్ని జరుపుకుంటున్నాము అంటే ఉపాధ్యాయవృత్తికి ఎంతో గౌరవం తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణ అంకిత భావమని ఆయన స్ఫూర్తితో ఉపాధ్యాయులు తమ వత్తి ధర్మాన్ని పాటిస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందజేయాలన్నారు. సీఎం కెసిఆర్ విజన్‌గల నాయకుడని అందుకే రాష్ట్రంలో పాఠశాలలకు అధిక నిధులు ఇస్తూ కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని దానివల్లనే విద్యార్థులు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు.

ఉపాధ్యాయులకు మంచి చదువుతోపాటు సమాజంపై అత్యుత్తమ పరిజ్ఞానం కలిగి ఉంటుందని దాన్ని ప్రతి ఒక్కరికి పంచాలని అన్నారు. ఉపాధ్యాయులకు ఏ సహాయం కావాలన్నా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని సూచించారు. తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చొరవతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పాఠశాలలకు మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని గురుకుల పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడమే అందుకు నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఎంఈఓ రత్నమాల, విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ అధికారిని బంధించిన రైతులు



నవతెలంగాణ-సంగెం

మండలంలోని మొండ్రాయి రైతువేదికలో క్లస్టర్ గ్రామాలకు సంబంధించిన రైతులకు పంట నష్టపరిహారం చెక్కులను మంగళవారం ఏఈఓ ఇస్తున్న సమయంలో కొందరు రైతులు రైతువేదికలో ఆయనను బంధించారు. వివరాల్లోకెళ్తే మార్చిలో కురిసిన వడగండ్ల అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెక్కులను గతవారం రోజులుగా మండలంలోని అన్ని గ్రామాలలో పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో మొండ్రాయి రైతు వేదికలో రైతులకు ఏఈఓ చెక్కులను పంపిణీ చేస్తుండగా కొందరు రైతులు మాకు ఉన్న విస్తీర్ణానికంటే తక్కువ నమోదు వల్ల మాకుపంట నష్టపరిహారం రాలేదని, భూమిలేని కొందరికి భూమి, తక్కువగా ఉన్న మరికొందరికి ఎక్కువ నష్టపరిహారం అందిందని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో వెళ్లినష్టపోయిన పంటలను పరిశీలించకుండా రైతు వేదికలో కూర్చుండి కొందరు చెప్పిన వివరాలను మాత్రమే నమోదు చేశారని అన్నారు.అధికార బీఆర్ఎస్ పార్టీవారికే రూ.10వేల నుండి రూ.50 వేల వరకు నష్టపరిహారం రాసి, తీవ్రంగా నష్టపోయిన రైతులకు రూ.5 నుండి రూ.10వేల వరకే పంట నష్ట పరిహార చెక్కులు అందించారని,పూర్తిగా పంట నష్టం జరిగిన రైతులకు న్యాయం జరగలేదని పెద్దఎత్తున ఆందోళన చేస్తూ ప్రభుత్వ మాకు వెంటనే న్యాయం చేయాలని రైతు వేదికవద్ద నిరసన తెలుపారు.సంబంధిత అధికారులను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసనవ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగివచ్చి కలెక్టర్ ద్వారా సర్వే చేయించి మాకు న్యాయం చేసే వరకు పోరాడుతామని రైతులు తెలిపారు.

మహిళా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్

మహిళలు చేసే ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసు ఏవీ.రంగనాథ్ అధికారులకు సూచించారు. వరంగల్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం కేయూసిలోని సెనేట్ సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 9న నిర్వహించబోవు లోక్ అదాలతో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేందుకు గాను స్టేషన్ అధికారులు యత్నించాలని, నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికభారం పడకుండా ట్రాఫిక్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పోలీస్‌శాఖకు కీర్తి ప్రతిష్టలకు మచ్చ తీసుకవచ్చే విధంగా పోలీసుఅధికారులు వ్యవహరించవద్దని, మహిళా పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని పోలీస్ అధికారులకు సూచించడంతో పాటు, శాంతి భద్రతలపై ప్రస్తావిస్తూ పోలీస్‌స్టేషన్‌ల వారిగా గత మూడు సంవత్సరాల క్రితం ఆస్థి నేరాలకు పాల్పడిన నేరస్తుల ప్రస్తుత స్థితిగతులను విచారించాలని, అలాగే రౌడీ షీటర్ల వ్యవహా రశైలిపై కూడా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని, పోలీస్ స్టేషన్ వారిగా గుర్తించిన నేరస్తులపై పీడీయాక్ట్ నమోదుకు తగుచర్యలు తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

అనంతరం పోలీస్ స్టేషన్ వారిగా నమోదయిన కేసులు, నేరస్తుల అరెస్టు, కేసుల దర్యాప్తు జరుగుతున్న తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, రవీందర్, సీతారాం, ట్రైనీఐపిఎస్ అంకిత్, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన నార్కోటిక్ అధికారులు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా నెలకొల్పబడిన తెలంగాణ స్టేట్ నార్కోటిక్ యాంటీ బ్యూరో పోలీస్ స్టేషన్కు చెందిన పోలీస్ అధికారులు గతరాత్రి వరంగల్ పోలీస్ కమిషనరు మార్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. సిపిని కల్సిన వారిలో ఏసీపీ సైదులు, ఇన్స్ స్పెక్టర్లు రాజేష్‌నాయక్, సురేష్ వున్నారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల విక్రయాల నియంత్రణకై ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ యాంటి బ్యూరో పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటుకు అధికారులు అదేశాలు జారీ చేసారు.

కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ధర్నా



నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలో పేద, మధ్య తరగతి ప్రజల బతుకులు చిన్నాభిన్నం చేసేలా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాల్సిన అవసరం ఉన్నదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్కెర రామస్వామి అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటిన నేపథ్యంలో కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోట ఎస్‌బీఐ బ్యాంకు వద్ద సీపీఎం కరీమాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన అధికధరలపై, నిరుద్యోగం, ఉపాధిపరిశ్రమల, ప్రైవేటుకరణపై, నిరసిస్తూ రాస్తా రోకో కార్యక్రమం మంగళవారం చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు తో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయనీ మధ్యతరగతి కుటుంబాలకు అందలేనిస్థితిలో పెట్రోల్, డీజిల్, నూనె, వస్తువులు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వలు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలుకావస్తున్న పేద మధ్యతరగతి కుటుంబాలపై భారం వేస్తున్నారే గాని దించే ప్రయత్నం చేయడం లేదనీ యువతకు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఎదురుచూపులు చూస్తూ డిగ్రీలు పీజీలు చేసిన ఉద్యోగాలు రాక కుటుంబానికి భారం కాక చిన్నచిన్న బట్టల షాపుల్లో ఆటోడ్రైవర్లుగా అమాలి వర్కర్లుగా కాలం వెళ్లదీస్తున్న నిరుద్యోగులు కనిపించడం లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీపథకం కేటాయింపుల్లో కుదించడంతో కూలీల బ్రతుకులు ఆగం పరిస్థితుల్లో పడ్డాయనీ, బిజెపి ప్రభుత్వం కుల,మతాల మధ్య ఘర్షణలు పెట్టిస్తు వాటి పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనన్నారు. ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పోరేటర్ శక్తులకు లాభాలు చేకూరుచెల పరిశ్రమలను ప్రైవేట్ కరణం చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలకు మోయలేని భారం వేస్తున్నారని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత గిరిజన మైనార్టీలకు ఉప ప్రణాళిక నిధులను సబ్సిడీలను 50శాతం వరకు తగ్గించారని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలను ఇచ్చి విస్మరించిందని

2006 అటవీ హక్కు చట్ట ప్రకారము 11 లక్షల ఎకరాలకు పట్టాలు ఇస్తామని చెప్పి కేవలం నాలుగు లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇచ్చారనీ అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇంతవరకు ఇవ్వలేదనీ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపట్టి కూడా అర్హులైన పేదలకు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందనీ ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాలు బీసీ లోన్లు గహలక్ష్మి వంటి ప్రవేశపెట్టి అమల్లోకి రాణి ఈ పథకాలను ఎన్నికల జిమ్మిక్కు గా వాడుకుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం కరీమాబాద్ జోన్ కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్, ఎండి ఆలం, అప్పాజీ వాణి, మీరు షాజియా, మాదాసి దివ్య, మేకల సరిత ,ఎండి జుబేదా, ఎస్ కే ఇస్మాయిల్, యాకూబ్ పాషా ,రాఘవరెడ్డి, లక్ష్మీ సూరయ్య, మాశు రహీమ, రవీందర్, మురళి, రాజ్ కుమార్, రాజేందర్, ఆనందం ,తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా సేవలు ఆదర్శనీయం

కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ జన్ను పరంజ్యోతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

అనాథలకు అభాగ్యులకు మదర్‌థెరిసా చేసినసేవలు ఆదర్శనీయమని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ జన్ను పరంజ్యోతి అన్నారు. మదర్ థెరిసా వర్ధంతి వేడుకలను మంగళవారం దేశాయిపేట రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ పరంజ్యోతి మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలకత్తా మురికివాడల్లో నివసించే పేదలు, అభాగ్యులకు సేవలందించేందుకు మదర్ తెరిసా మిషనరీ ఆఫ్ చారిటీ ప్రారంభించి సేవలందించే వారిని అన్నారు. కష్టాల్లో ఉన్న వారిని వెతికి మరి సహాయం చేసిన గొప్ప వ్యక్తి మదర్‌థెరిసా అని అన్నారు. నేటి యువత ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పైడిపల్లి మాజీ సర్పంచ్ జన్నుఅభిషేకం, నాయకులు కిషోర్, చింతప్రకాష్, జెఆర్.సాల్మన్, జన్ను అరుణాకర్, భాస్కరరావు, చిరంజీవి, రామ్, గిన్నారం రాజు, సదానందం, ప్రభాకర్, ప్రసాద్, జెఎస్.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పేరిట బీఆర్ఎస్ అరాచకాలు

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుండాల మదన్ కుమార్




నవతెలంగాణ-దుగ్గొండి

రాష్ట్రంలోఅభివృద్ధి పేరిట బీఆర్ఎస్ అరాచకాలు చేస్తున్నదని పథకాల పేరేట ప్రజలను మభ్యపెడుతూ సహజ న్యాయసూత్రాలను మర్చి పోతున్నారని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుండాల మ దన్ కుమార్ ఆరోపించారు. మంగళవారం దుగ్గొండి మండల కేంద్రంలో పర్యటించిన డాక్టర్ గుండాల మదన్ కుమార్ వెంకటాపురంకు చెందిన సూదనబోయిన రమేష్, అదే మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన వెండిసురేష్‌లు వివిధ కారణాలతో మరణించగా వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు.స్థానిక మండల కేంద్రంలో అంబులెన్స్ సౌక ర్యం అందుబాటులో లేక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే అం బులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అందుకు బాధ్యతస్థానిక ఎమ్మెల్యేదే అని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతూ బాల్యంపైన మద్యం ప్రభావం చాలా ఉందని వెంటనే ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దష్టి పెట్టి బెల్టు షాపులను మూసివేయాలని డిమాండ్ చేశారు.

ధరణిలో ఉన్న సమస్యలను ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి జిల్లాల వారీగా పరిష్కరించాలని గిర్నిబావిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగస్తుల తల్లిదండ్రులకు పెన్షన్లు కట్ చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో అభివద్ధి శూన్యం అంటూ ఆస్తుల కోసం తప్ప ప్రజల అభివద్ధి కోసం పనిచేయని పెద్ది సుదర్శన్ రెడ్డి ఓటమి ఖాయమని ఇకనైనా బహుజనులు మేలుకొని బీఎస్పీ పార్టీనీ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోట్ల కార్తీక్, జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్, జిల్లా నాయకులు గజ్జి దయాకర్, మండల అధ్యక్షుడు వెండి కుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు డిఇఓ అభినందనలు



నవతెలంగాణ-నెక్కొండ

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నెక్కొండ మండలానికి చెందిన ఏడుగురు ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అభినందించి ప్రశంసించారు.సోమవారం మంగళవారం జిల్లాకేంద్రంలో జరిగిన సన్మాన కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీఈఓ వాసంతితోపాటు అధికారులు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి శాలువాలు ప్రశంస పత్రాలతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం మండలంకు చెందిన ఏడుగురు ఉపాధ్యాయులు ప్రసాద్, భూలక్ష్మి, ఈర్య నాయక్, ధనలక్ష్మి, రామ్మోహన్, లోకేశ్వర్ రావు, రామకృష్ణలను డిఇఓ వాసంతి ఎంఈఓ రత్న మాలలు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు చెప్పారు. పిఆర్టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రతాప్ సింగ్, కర్ర యాకుబ్ రెడ్డి, పిఆర్టియు జిల్లా నాయకులు సోమవరపు యుగేందర్, సజన్ తేజ, శ్రీధర్ రెడ్డి తదితరులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

అలంకాని పేటలో వైద్య శిబిరం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అలంకానిపేటలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లేబర్‌కార్డుదారులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. లేబర్ కార్డుదారులు ప్రతి ఒక్కరికి సిఎస్సి హెల్త్ కేర్ సెంటర్ ఉచిత వైద్య పరీక్ష శిబిరంలో 50 రకాల పరీక్షలు బీపి, షుగరు, ఈసీజీ ,టీబీ, క్యాన్సర్, థైరాడ్తోపాటు పలురకాల పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ రాగిరి కుమారస్వామి, శ్రీనివాస్, కోరుకొండ కుమార్, యాదగిరి, నాగరాజు, డాక్టర్ స్రవంతి, సిఎస్సి హెల్త్ కేర్ వైద్య బందం పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్ / మట్టెవాడ

జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు 18 ఏళ్లు నిండిన ప్రతివ్యక్తి ఓటరు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం ఎంజీఎం ఎదురుగా నున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఏఈఆర్ఓఎస్, సూపర్ వైజర్స్‌కి నూతన ఓటరు నమోదు డెత్ ఓటర్స్ డిలిషన్, డుప్లికెట్ ఓటర్ల తొలగింపు చేయుటలోఏ విధంగా చేస్తున్నారో అనే విషయం పైన ఏర్పాటు చేసిన సమీక్ష చేస్తూ ఇప్పటివరకు 18-19 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల ఓటరు నమోదు,80సంవత్సరాలు పై బడిన ఓటర్లు, చనిపోయిన ఓట్లను తొలగించుట, మైగ్రేట్ ఓటర్ల నమోదు,3 ర్డ్ జెండర్ ఓటర్లునమోదు తదితర అంశాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ లో బాగంగా ఓటరు అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించి 18 నుండి 19 ఏళ్ల పూర్తి అయిన యువతి యువకులను నూతన ఓటరుగా ఎన్‌రోల్ చేయాలని, పోలింగ్ బూత్ ల వారిగా ఇప్పటి వరకు ఎన్‌రోల్ అయిన ఓటరు నమోదు ప్రక్రియ ప్రోగ్రెస్ నివేదికలను పరిశీలించారు. ఇందులో ఫామ్-6, ఫామ్-7, ఫామ్ -8 ల ద్వారా అండ్ క్లైమ్స్ డిస్పోజల్స్ ఆఫ్ క్లైమ్స్, అభ్యంతరాలను బీఎల్ఓ లు జాగ్రత్తగా పరిశీలించి నివేదికలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఎస్ఆర్ స్పెషల్ సమ్మరి రివిజన్‌లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్ ననుసరించి ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.

80సంవత్సరాల పై బడి నవారిని గుర్తించి ఫామ్-12డి నమోదు, తదితర అంశాలను పరిశీలించి పోలింగ్ కేంద్రాల్లో తగు ఏర్పాట్లు చేయుటకై నివేదికలు రూపొందించి వంపాలని, వారి సౌకర్యార్థం వీల్‌చైర్, ర్యాంప్ లు ఏర్పాట్లు చేయుటకు ఈ నివేదికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ అన్నారు. గత ఎన్నికల నివేదికల ఆధారంగా లిక్కర్, జ్యుల్లరి, క్యాష్ ఎక్కువగా సీజ్‌చేసిన ప్రాంతాలను గుర్తించి గత ఎన్నికల నివేదికల ఆధారంగా ప్రస్తుత ఎన్నికల నిర్వహణకు దిశ నిర్దేశం చేసుకోవాలని అందుకు సంబంధిత ఇఆర్ఓలు తగుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గత ఆరు నెలల్లో బ్యాంక్ లావా దేవిలు ఎక్కువ మొత్తం ట్రాన్షెక్షన్ జరుగుతున్న అకౌంట్లను పరిశీలించి నివేదికలు సమర్పించాలని అన్నారు. ప్రారిశ్రామిక కంపెనీలు, అలాగే స్లమ్ ఏరియాలలో, మైగ్రేట్ వర్కర్లు ఎక్కువగా ఎక్కడ ఉన్నారో ఆ ప్రదేశాలను గుర్తించాలని అన్నారు. బూత్ లెవల్ అధికారులు ఓటర్లు నమోదు దరఖాస్తులను పరిశీలించి ఫామ్.6 లో పొందుపరచిన వివరాలను , ఫోటో వెరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు నమోదు చేయాలని బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఫైల్ మెయింటనెన్స్ తప్పనిసరి అన్నారు. నియోజక వర్గాల పోలింగ్ బూత్‌లు 791, లోకేషన్స్ 401, ఉన్నాయని, డ్రాఫ్ట్ పబ్లికేషన్ వరకు ఎన్‌రోల్ అయిన మొత్తం ఓటర్లు 7,20,175 నమోదు అయ్యాయని అన్నారు. పోలింగ్ బూత్‌లలో బ్యానర్స్ ఏర్పాటు చేయాలని, అలాగే స్వీప్ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న కాలేజీలలో ప్రత్యేక ఓటరు కాంపెయిన్ నిర్వహించి 18నుండి 19ఏళ్లు నిండిన యువతీయువకులుఓటరు నమోదు 100 శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. స్వీప్ క్యాలెండర్ ను రూపొందించి కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. చునావో పాఠశాలల ఏర్పాటు చేయాలని, అందుకు ఓటరు అవేర్నెస్ బ్యానర్స్ తయారు చేయించి డిస్ప్లే చేయాలని అన్నారు. బూత్ లెవెల్ అధికారుల వద్ద స్మార్ట్ ఫోన్లలో యాప్ ఇన్వాల్ అయి ఉండాలని జి ల్లా కలెక్టర్ అన్నారు. పోలింగ్ బూత్ లెవెల్ సూపర్వైజర్ లు బిఎల్ ఓలలో టెలికాన్ఫరెన్స్ నిర్వహించివారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా రోజువారీ టార్గెట్ పెట్టుకుని వెరిఫికేషన్ తోపాటు ఫోటో వెరిఫికేషన్ కూడా తప్పని సరి అని కలెక్టర్ అన్నారు. కొన్ని చోట్ల పిడబ్ల్యుడి ఓటర్లు ఫామ్-8 ద్వారా నమోదు చేయక పోతే ఆన్లైన్ రిపోర్ట్ నిల్ గా చూపిస్తుందని తరచుగా ఓటరు నమోదు ప్రక్రియ ఒక్కరికీ రెండు సార్లు పరిశీ లించి ఆన్లైన్లో నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈసీఐ గైడ్ లైన్స్ ననుసరించి ఆన్లైన్ గ్రీవెన్స్‌ను పరిశీలించి క్లియర్ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్వినితానాజీ వాకాడే, శ్రీవత్స, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు వాసుచంద్ర, కృష్ణవేణి, ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ నర్సింహమూర్తి, జిల్లాఎలక్షన్ సూపరింటెండెంట్ విశ్వనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న 6వ డివిజన్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశానుసారం ఈ రోజు 6వ డివిజన్ బొక్కలగడ్డ లోని రెండు కాలనీల్లో రూ.35 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు డ్రైన్ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్‌అధ్యక్షులు మడిపెల్లి సుమన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్కుమార్, రాజేందర్, గౌస్, అజాజ్, ఉమర్, అహ్మద్, నిస్సార్, పద్మ, ముఖ్యనాయకులు కాలనీ కమిటీల సభ్యులు కాలనీ వాసులు కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

న్యూ శాయంపేట డబుల్ బెడ్‌రూమ్‌లు స్థానికులకే ఇవ్వాలి



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ న్యూ శాయంపేట పరిధిలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లు స్థానికులకే ఇవ్వాలని కోరుతూ హనుమకొండ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు వేల్పుల సారంగపాణి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి న్యూ శాయంపేట లో పర్యటించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేల్పుల సారంగపాణి ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్ లను అర్హులైన స్థానికుల కార్మికులకుకుటుంబాలకు ఇచ్చే విధంగా అధికారులపై ఒత్తిడి తేవాలని నాయిని రాజేందర్ రెడ్డిని కోరారు.

9న కేటీఆర్ రాక : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల తొమ్మిదిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు హనుమకొండ పర్యటనకు వస్తున్నాడని నియోజకవర్గం లోని జంక్షన్ లతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి వరంగల్ పశ్చిమ పరిధిలోని పలు జంక్షన్ లను పరిశీలించారు అనంతరం రాత్రివేళల్లో రోడ్లపై నిద్రించే వారి కొరకు పునరావస కేంద్రాలను నిర్మించుట కొరకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత చారిత్రక నగరంలో పట్టణాన్నినగరాన్ని సుందరీకరణ చేయడానికి వెడల్పైన రోడ్డు, పచ్చదనం పరిశుభ్రత ఉట్టిపడేలా ఉద్యానవనాలు ఏర్పాటు చేయడంతో పాటు ఒక్కొక్క జంక్షన్ లో ఒక్కొక్క థీమ్‌తో జంక్షన్ అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందనిఅన్నారు. మూడు కోట్ల రూపాయలతో 19 జంక్షన్ లను అభివద్ధి పరచడానికి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఒకవైపు సంక్షేమం మరొకవైపు అభివద్ధి కార్యక్రమాలతో పాటు అనేక వర్గాలకు అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించడానికి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో, కెసిఆర్ నాయకత్వంలో పలు కార్యక్రమాలు చేయడం జరుగుతుంద న్నారు. 9న ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం కూడా ప్రారంభించ నున్నా మని తెలిపారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని, ఇంకా 10 శాతం పనులు మాత్రమే మిగిలిఉన్నాయని, 9వ తేదీ లోపు అన్ని కార్యక్రమాలు పూర్తయితయనే ధీమా వ్యక్తం చేశారు. 9వ తేదీన ఐటీ పురపాలక పరిశ్రమల అభివద్ధి శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారని తెలిపారు. కాళోజి కళా క్షేతంతోపాటు పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నానరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఓ ఎస్ డి కష్ణ , కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మునిసిపల్ డిఈ సంతోష్, ఈఈ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు పారితోషికాలను పెంచాలి : సీఐటీయూ





నవతెలంగాణ-కాజీపేట/హన్మకొండ

ఆశా వర్కర్లకు పారితోషకాలు పెంచాలని కనీస వేతనం రూ:18వేలకుపెంచి పిక్స్‌వేతనం నిర్ణయించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, వేల్పుల సారంగపాణి ఆధ్వర్యంలో మంగళవారం కాజీపేట మండల పరిధిలోని కడిపికొండ, సోమిడి ప్రాథమిక వైద్యశాల ఎదుట మంగళవారం ఆశా వర్కర్లు వేరువేరుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించగా హనుమకొండ న్యూ శాయంపేట లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యా కేంద్రంలోని డాక్టర్ కు ఆశ వర్కర్ల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం బొట్ల చక్రపాణి, వేల్పుల స్వారంగపాణి ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నపిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్స్ గిరిజన ప్రాంతాల్లో గత 32 ఏళ్లుగా మైదాన ప్రాం తం లో గత 18ఏళ్లుగా నుండి పనిచేస్తున్నారని ప్రభుత్వం నిర్వహించిన అనేకశిక్షణలు తీసుకున్నారని రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచే యడంతో పాటు బీపీ,షుగర్,థైరాడ్ తదితర అన్ని రకాలజబ్బులను గుర్తిస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్న రోగులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మందులను ప్రజలకు ఎప్పటికప్పుడు అందజేస్తు తగిన జాగ్రత్తలు ప్రజలకు వివరిస్తున్నారన్నారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు సేవలుఅందిస్తున్నారని కోవిడ్‌ని యంత్రించడంలో ఆశ వర్కులు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఇన్ని పనులు చేస్తున్న ఆశ వర్కర్లకు వారిసమస్యలు ప్రభుత్వం పరిష్కరించక పోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు పారితోకాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్ వేదన నిర్ణయిం చాలని, ఆశాలకు పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు హెల్త్‌కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమాసౌకర్యం ఐదులక్షలు ఇవ్వాలని ఆశా కార్మికు లకు రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సంక్షేమ పథకాలు అన్నిటిని వర్తింపచేయాలని,జాబ్‌చార్టింగ్ విడుదల చేయాలని, 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లిం చాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్కుఅలవెన్స్ నెలకు రూ. 1000 చొప్పున 16నెలల బకాయి డబ్బు లు వెంటనే చెల్లించాలని,ప్రస్తుత సెలవులపైన స ర్కులర్ వెంటనే జారీచేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 11నఆశవర్కర్స్ సమస్యలు పరి ష్కరించాలని, ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వ హిస్తామని పెద్ద సంఖ్యలో ఆశ వర్కర్స్ పాల్గొని కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన సూచించా రు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అనిల్, జిలా కమిటీసభ్యులు,ఏయాకూబీ,శ్రీవాణి, రమ, యశోద, మహేశ్వరి, ఎల్లమ్మ జయ తదితరులుల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో పాలిస్తున్నదని మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆజ్మీర బిక్షపతి అన్నారు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం ఎదుట మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పాలనలో ధరలు పెరిగి సామాన్యులు బతకలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు నిరుద్యోగం పెరిగి యువతకు ఉపాధి లేకుండా పోయిందన్నారు దళిత గిరిజన మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు ఉచిత వైద్య విద్య అందించాలన్నారు ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని చేయించారు ఈ కార్యక్రమంలో నాయకులు సారయ్య కొమురయ్య అప్రోచ్ మల్లేశం గూళ్ళ లక్ష్మి సట్ల కౌసల్య సన్నీల లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ) హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ఎస్ఎఫ్ఐ శాయంపేట మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగాఎండీ ఇస్మాయిల్, మండల కార్యదర్శిగా మారేపల్లి చరణ్, ఉపాధ్యక్షులుగా బద్రి రామ్ చరణ్, సహాయ కార్యదర్శిగా సిద్ధార్థ, మండల కమిటీ సభ్యులుగా నజీర్, ప్రణయ్, మురళి, శివ, రాజ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యరంగ సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విద్య రంగాన్ని కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసిందన్నారు. విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా మొండి వైఖరి వహిస్తుందన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలికసదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నా రన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ విద్య రంగం తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా భ్రష్టు పట్టిందన్నారు. రాబోయేరోజుల్లో కెసిఆర్ ప్రభుత్వానికి విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్తారని కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 21000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 11న వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిర్వహించే మహాధర్నాను కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు టిఎస్ఆర్పిఎస్ నాయకులు టీ ఉప్పలయ్య అన్నారు. మహాధర్నాన్ విజయవంతం చేయాలని కోరుతూ కాజీపేట పరిధిలోని మున్సిపల్ కార్మికుల హాజరు పాయింట్ల వద్ద నిరసన కార్యక్రమాలు, కరపత్రాల పంపిణీ గ్రూప్‌సమావేశం మంగళవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు టిఎస్ఆర్పిఎస్ నాయకులు టి ఉప్పలయ్య హాజరై మాట్లాడుతూ ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 30 వరకు, తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, 21 వేల కనీస వేతనం ఇవ్వాలని, రెండవ పిఆర్సి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వర్తింపజేయాలని, ఖమ్మం కరీంనగర్ మున్సిపాలిటీలలో ఇస్తున్నట్లు జవాన్లకు డ్రైవర్లకు 19,000 కనీస వేతనం వెంటనే అమలు చేయాలని, ప్రమాదంలో చనిపోయిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ 30 వేల మట్టి ఖర్చులు ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్, చెప్పులు కొబ్బరినూనె, సబ్బులు,టవల్స్ పంపిణీతో పాటుగా పారిశుద్ధ్య కార్మికులు మరణించిన కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం, కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 452 మంది అవసర నిమిత్తం పెట్టుకున్న కార్మికులకు 12వ పిఆర్సి జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం 15,600 వెంటనే అమలు జరపాలన్నారు.

స్వచ్ఛఆటో కార్మికులను మునిసిపల్ కార్మికులుగా గుర్తించి ఈఎస్ఐ పిఎఫ్ కార్డులు ఇవ్వాలని, మలేరియా హార్టికల్చర్ విభాగాలలో పనిచేసే కార్మికులకు, ఇతర మున్సిపల్ కార్మికులకు అమలు చేస్తున్నట్టు అన్ని రకాల బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 30వ తేదీ వరకు జరిగే దశలవారీ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 11న వరంగల్ కార్పొరేషన్ ముందు జరుగు మహాధర్నా కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులందరూ రాజకీయాలకి అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టిఎస్ఆర్పిఎస్ నాయకులు బొట్ల బిక్షపతి, వేల్పుల ధర్మరాజు, బర్పట్ల మహేష్,యాస బాబు, మున్నంగి రఘు, కార్మికులు పాల్గొన్నారు.

ఎస్సీల వర్గీకరణ పోరాటానికి మద్దతు తెలపండి

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యంకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వినతి

నవతెలంగాణ-హన్మకొండ

ఎస్సీల వర్గీకరణ కోసం 29 ఏళ్లుగా జరుగుతున్న పోరాటానికి మద్దతు తెలపాలని మంగళవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్‌కు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డిలను ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కలిసివినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు మాట్లాడుతూ ఎస్సీలవర్గీకరణ కోసం మంద కష్ణ మాదిగ నాయకత్వంలో గత 29 ఏళ్లుగా ఉద్యమిస్తున్న మాదిగలకు ప్రతి పార్టీ మద్దతు ఇస్తున్న కానీ వర్గిరణ జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 18 తేదినుండి మొదలయ్యే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టి వర్గీకరణ చేసేలా ఒత్తిడి తేవడం కోసం అన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతు ఇవ్వాలని మరియు తమ పార్టీ ఎంపీ లతో పార్లమెంట్లో మాట్లాడేలా అధ్యక్షులు చొరవ చూపేలా ఒత్తిడి తేవాలనీ పార్టీల జిల్లా అధ్యక్షులను కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వేల్పుల సూరన్న మున్నూరు కాపు,ఎం ఎస్ పి జాతీయ నాయకులు ,జన్ను దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, జిల్లా అధ్యక్షులు గంగరపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ మంద చిన్నరాజుమాదిగ, బొడ్డు శాంతిసాగర్ మాదిగ, చేతాళ్ళ శివ మాదిగ, షణిగరపు రవీందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



మదర్ థెరిస్సా సేవలు వెలకట్టలేనివి : మంత్రి ఎర్రబెల్లి

మధర్ థెరిస్సా ఆశయ సాధనకు పాటుపడాలి

జయంతి, వర్ధంతిని అధికారికంగా జరిపేందుకు కృషి







నవతెలంగాణ-కాజీపేట

సమాజంలోని పేదలు, అనాధలు, అభాగ్యులకు మదర్ థెరీస్సా చేసిన సేవలు వెలకట్టలేనివని పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాజీపేట పట్టణం 61వ డివిజన్ పరిధి ఫాతిమానగర్ జంక్షన్లో కేథడ్రల్ చర్చి ఆధ్వర్యంలో వరంగల్ మేత్రాసన పీఠాదిపతి, బిషప్ డాక్టర్ ఉడుమల బాల అధ్యక్షతన మదర్ థెరీస్సా 26వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులు విచ్చేసి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.అంతకు ముందు పునఃఅభివృద్ధి చేసిన మదర్ థెరిస్సా విగ్రహ ప్రాంతంను వారు రిబ్బెన్‌కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వర్ధంతిని పురస్కరించుకుని ఆ విగ్రహం పరిసర ప్రాంతంలో పలువురు పలు రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మదర్ థెరిస్సా యూగోస్లావియా దేశంలో 1910 ఆగస్టు 26న పుట్టి భారత దేశానికి వచ్చారన్నారు. 1950లో వాటికన్ సిటీ అనుమతితో కొలకత్తాలో మిషనరీస్ ఆఫ్ చారిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఆమె ఎంతోమంది కుష్టి రోగులు, వద్దులు, అనాధలు, పేదలు, వ్యాధిగస్తులకు నిస్వార్థంగా సేవలు అందించారన్నారు. భారతదేశంలో ఆమె చేస్తున్న సమాజిక సేవలు, నిస్వార్థ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆమెకు 1951లో భారత పౌరసత్వం ఇచ్చారని, 1979లో నోబెల్ శాంతి అవార్డు. 1980లో భారత రత్న పురస్కారంను అందచేశారన్నారు.

ఆమె 92 ఏళ్ల జీవితంను భారత దేశంలోని పేదల కోసం అంకితం చేశారని తెలిపారు. 1997 లో సెప్టెంబర్ 5 న ఆమె స్వర్గస్థులైనారని, 2016లో వాటికన్ సిటీ ఆమెకు దైవ దూతగా అవార్డును ప్రకటించిందని వివరించారు. సమాజంలో క్రైస్తవ మిషనరీలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మదర్ థెరీస్సా సమాజానికి సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. మదర్ థెరీస్సా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. మదర్ థెరీస్సా జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించేందుకు సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళతామన్నారు. ఫాతిమానగర్ చౌరస్తాలో కేథడ్రల్ చర్చి ఆధ్వర్యంలోమదర్ థెరీస్సా 26వ వర్ధంతి వేడుకలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎలకంటి రాములు, చర్చి ఫాదర్ కాసు మర్రెడ్డి, మదర్ థెరిస్సా విగ్రహం అధ్యక్షుడు, సెక్రెటరీ రాజమోహన్ రావు, కెవీ జాన్సన్, కన్వీనర్ దయాసాగర్, లోటి డైరెక్టర్ ఫాదర్ ఇమ్మారెడ్డి, డీటీ టామీ, టీఆర్పీకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, శౌరిరెడ్డి, టీఎస్ పోడకేకస్, ఎంజి ప్రకాశ్, ఆల్లం ప్రకాశ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీంద్‌కుమార్, ప్రభాకర్, మార్కుస్ రెడ్డి, ఫాదర్లు జ్ఞాన, జోసఫ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మదర్ తెరిసా సేవ మార్గంతో ముందుకు వెళ్లాలి : జంగా

మదర్ తెరిసా చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనీ కాజీపేట ఫాతిమా నగర్ నందు గల మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మదర్ తెరిసా విగ్రహ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా చేసిన సేవలు ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు.మదర్ థెరీసా ఆగష్టు సెప్టెంబర్ 5, 1997న జన్మించి అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసిని. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారతదేశంలోని కలకత్తా లో 1950 లో స్థాపించిందనీ, 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు, అనాథలకూ సేవలందించి ప్రపంచానికి అమ్మగా గుర్తింపు పొందారాన్నరు.ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ,63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి, 47వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, బిల్ల రవీందర్, ఎర్రి రవిందర్‌రెడ్డి, వల్లపుయాదగిరి, రాజిరెడ్డి, సురేందర్, కాసర్ల నగేష్, సత్యవరం మధుకర్, అర్చన, ప్రగతి, యాసీన్, క్రాంతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను అందిస్తున్న ప్రభుత్వానికే ప్రజల మద్దతు

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికే ప్రజల మద్దతు ఉంటుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వైయస్సార్ టీపీ కార్యకర్తలు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నా రామకష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.వారందరికీ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వాగతించారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు.పార్టీలో చేరినవారిలో గురిజాల అఖిల్ వైస్సార్ టిపి ఆత్మకూరు మండల యూత్ ప్రెసిడెంట్, అఖిల్, గుండెబోయిన సారయ్య,గుండెబోయిన రాజు,ఈర్ల రాజు,బయ్య సాంబయ్య, మొటం పైడి, వడ్డేపల్లి రాజు, కామని రాజేష్, బయ్యా రాజ్ కుమార్, వీర్ల చంద్రమోహన్, నర్రా సాంబయ్య తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రయాణమే శ్రీరామరక్ష

రీజినల్ మేనేజర్ జె.శ్రీలత



నవతెలంగాణ-హనుమకొండ

మహిళలకు ఆర్టీసీ ప్రయాణమే శ్రీరామరక్ష అని ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ జె.శ్రీలత అన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీ.సి. సజ్జనార్ ఆదేశానుసారం ఆగస్టు 30, 31 తేదీలలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికుల కొరకు టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిన లక్కీ డ్రా మంగళవారం వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జె.శ్రీలత, కె.మధురిమ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ హాజరై లక్కీ డ్రా తీసి ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. లక్కీ డ్రా విజేతలు మొదటి బహుమతి పి.శ్వేత, (హన్మకొండ) రూ.25వేలు, రెండవ బహుమతి చిర్రా ఉమారాణి (జనగాం),రూ.15వేలు, మూడవ బహుమతి ధారావత్ కమల (హనుమకొండ) రూ.10వేలు గెలుపొందారు. ఈ సందర్భంగా ఆర్ఎం కె.మధు రిమ మాట్లాడుతూ మహిళా ప్రయాణీకులు తమ ప్రయాణానికి టీఎస్ఆర్టీసీ బస్సునే మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటారని ఆర్ టిసి బస్సుల్లోని "మహిళల ను గౌరవిద్దాం. వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం" వంటి సూచన లు ఆర్టీసీ మహిళలను గౌరవించే తీరుకు ప్రతీకలని, ఆర్టీసీలో మహిళా కండక్టర్లను నియమించడం ద్వారా ఆర్టీసీ మహిళలకు ఒక ప్రత్యేక గుర్తింపునిచ్చిందని, అలాంటి ఆర్టీసీ మహిళల కోసం నిర్వహించిన ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకం అని, ఈ కార్యక్రమం ఆర్టీసీకి ప్రయాణీకులకు మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ రీజనల్ మేనేజర్ శ్రీమతి జె శ్రీలత మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసీ తరఫున మహిళా ప్రయాణికులకు ఈ లక్కీ డ్రా చిరు కానుక అని, ప్రయాణికులందరు మళ్లీ మళ్లీ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. ఈ లక్కీ డ్రా విజేతలు ముగ్గురు ఈ నెల ఎనిమిదవ తేదీఎంజీబీఎస్ బస్టాండ్, హైదరాబాద్ ప్రాంగణం నందు నిర్వహించే బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నందు వారికి నగదు బహుమతి ఇచ్చి ఘనంగా సత్కరించడం జరుగుతుందని, వారికి బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి హాజరుకావడానికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్లు కేశరాజు భానుకిరణ్, జి. మాధవరావు, అక్కౌంట్స్ ఆఫీసర్ శ్రీమతి ఆర్. లావణ్య, పర్సనల్ ఆఫీసర్ శ్రీ డి. శ్రీహరి, వరంగల్-1 డిపో మేనేజర్ శ్రీ వెంకటేశం, హన్మకొండ డిపో మేనేజర్ శ్రీ బి. ధరం సింగ్, వరంగల్-2 డిపో మేనేజర్ శ్రీ జి. సురేష్, సూపర్వైజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే ఈఎల్ఎస్‌లో కార్మికుడు ఆత్మహత్య



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని ఎలక్ట్రికల్ లోకో షెడ్డు ఈఎల్ఎస్ లో రైల్వే కార్మికుడు క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్యచేసుకున్న సంఘటన మంగళవారం ఉదయం వెలుగు చూసింది. ఈఎల్ఎస్ షెడ్డుకు చెందిన ఇద్దరు కార్మికులు (వ్యక్తుల) వలన చనిపోతున్నట్లు సన్నిహితులకు మతుడు రవికుమార్ విడుదల చేసిన సెల్ఫీ వీడియో, సుసైడ్ నోట్ చర్చణీయాంశంగా మారింది. తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాలకు చెందిన పీ.రవికుమార్ (41) ఎలక్ట్రికల్ లోకో షెడ్డులో గత పది ఏండ్లుగా టెక్నీషియన్ 3గా విధులు నిర్వర్తిస్తున్నాడు. తోటి మహిళ కార్మికురాలు డబ్బులుఅవసరం ఉన్నాయని అడుగడంతో పలుదఫాలుగా రూ.2.81 రెండులక్షల ఎనభైవేల రూపాయలు ఇచ్చినట్లు వీడియోలో పేర్కొన్నారని తెలిపారు. గత ఆరు నెలల ముందు రవి కుమార్కు సదరు మహిళ ఫోటోను డీపీగా పెట్టు కోవడంతో ఆ మహిళ కార్మికురాలు మధ్య గొడవ జరుగడంతో ఈ విషయం షెడ్డు అధికారుల దష్టికి తీసుకెళ్లడంతో క్రమ శిక్షణ చర్యలతో ఇద్దరిని వేర్వేరు సెక్షన్లో డ్యూటీ చేయిస్తున్నారన్నారు. అదేషెడ్డుకు చెందిన మరో కార్మికుడు కల్పించు కుని రవికుమార్ పై సదరు మహిళతో సికింద్రాబాద్ రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయించాడనిచెప్పారు. దీంతో రవికుమార్ను సికింద్రాబాద్ రైల్వే ఉన్నతాధికారులు మరో టీఆర్డీ డిపార్టుమెంటు బదిలీ చేశారన్నారు. అప్పటికే రవి కుమార్కు ఆరోగ్యం సరిగా లేక పోవడంతో చాల రోజుల నుంచి సిక్ లీవులో ఉంటున్నాడని తెలిపారు.ఇటీవలరైల్వే వైద్యులు రవికుమార్ను సిక్ లీవ్ల నుంచి తీసివేయడంతో, అప్పటి నుంచి రవికుమార్ డ్యూటీకి హాజరుకాక గైర్హాజౌతున్నారు. రవికుమార్ ఈనెల 3న ఆదివారం రాత్రి తన సన్నితులకు, కుటుంబ సభ్యులకు, చనిపోతున్నట్లు సెల్ఫీ వీడియో తీసి, సుసైట్ నోటు వ్రాసి అందరికి పంపించారు. అప్పటి నుంచి కుటుంబసభ్యులు, సన్నిహితులు రవికుమార్ జాడ కోసం వెదుకుతున్నట్లు చెప్పారు. ఈఎల్ఎస్ షెడ్డు కార్మికులు మంగళవారం ఉదయం డ్యూటీలో భాగంగా షెడ్డులోని అండర్ సెక్షన్ (గోతి) దగ్గరకు వెళ్లడంతో రవికుమార్ చనిపోయి ఉన్నట్లు తోటి కార్మికులు తెలిపారు. షెడ్డులో రవికుమార్ చనిపోయిన విషయాన్ని షెడ్డు అధికారుల నుంచి తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలంకు చేరుకుని పూర్తి విషయాన్ని ఆరా తీశారు. మతదేహం వద్ద క్రిమిసంహరక మందు ఉండడంతో ఆ మందు త్రాగి చనిపోయినట్లు పోలీసులు చెప్పారు. రవికుమార్ ఇద్దరుకార్మికుల వల్లనే ఆత్మహ త్యచేసుకుంటున్నట్లు సెల్ఫీ వీడియోలో చెప్పినట్లు, రవికుమార్ చావులకు కారణ మైన ఆ ఇద్దరు కార్మికులను శిక్షించాలని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్, షెడ్డు సీనియర్ డీఈఈ ప్రశాంత్ సాయి కష్ణ, సీఐలు సార్ల రాజు, సంజీవరావు, తదితర రైల్వే అధికారులు దోషులను శిక్షించి, బాధితకు టుంబానికి న్యాయం చేస్తామని చెప్పడంతో ఆ కుటుంబసభ్యులు ఆందోళనను వి.రమించామని బంధువు లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కాజీపేట సీఐ సార్లరాజు వివరించారు. మృతదేహా నికి పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని, బంధువులకు అప్పగించామన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | సెప్టెంబర్ 06, 2023 | www.navatelangana.com

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవిఎం గోదాంను మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుహాసినితో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తనికీ చేశారు. ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగానే ఈ తనిఖీలు చేసినట్లు ఆయన చెప్పారు. ఈవిఎం పరిసరాల్లో సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎన్నికల తహసీల్దార్ ఎతేషాం అలీ తదితరులున్నారు.

పోషక విలువల పదార్థాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఎంపీపీ చిట్ల జయశ్రీ

నవతెలంగాణ-లింగాలగణపురం



చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు అందించాలని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బండ్లగూడెం గ్రామంలోని రైతు వేదిక నందు ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి ఆధ్వర్యంలో పోషణ మాసం మండల స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో బండ్లగూడెం సర్పంచ్ కాటం విజయ కుమారస్వామి, ఐసీడీఎస్ సూపర్వైజర్ సావిత్రి, హంసమ్మ, ఏఈవో స్పందన, అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం జరిగింది.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-జనగామ



విద్యా శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని కూడలిలో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి ససమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ బైరగోని దయాకర్, గోలి రవీందర్ రెడ్డి, తాడూరి రమేష్, జింక దిలీప్, డీపీఓ నరేష్, గోరంట్ల యాదగిరి మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా నియామకమైన ఎస్ఎస్ఏ ఉద్యో గులందరినీ వెంటనే క్రమబద్ధీకరించాలని, తక్షణమే భారత అత్యున్నత న్యాయ స్థానం వెలువరించిన తీర్పును అనుసరించి కనీసం వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఐదు లక్షల ఆరోగ్య భీమా సదుపాయాలు కల్పించాలని కోరారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ 12 నెలల పూర్తి వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బాకీ వెంకటేశ్వర్లు, ప్రజ్ఞాపురం వెంకన్న, సమ్మయ్య, రఘుపతి, పర్వీన్, ఎం.బాబు, నర్సింలు, మహాలక్ష్మి, పుష్పలత అరుణ, ఆంజనేయులు, రాధిక, జ్యోతి, రమణ కుమార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పంట రుణాలు పొందిన రైతులు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంట రుణ మాఫీ పథకం కింద మాఫీ చేస్తున్నందున రుణాలు పొందిన రైతులు ఇప్పటి వరకు రెన్యువల్ చేసుకోని రూతులు వెంటనే రుణాలు తీసుకున్న బ్యాంకుల వద్దకు వెళ్ళి రెన్యువల్ చేసుకోవాలని ఆయన సూచించారు. పంట రుణాలు తీసుకొని రెన్యువల్ చేసుకున్న రైతులు సంబంధిత బ్యాంక్‌లో సంప్రదించి రుణ మాఫీ డబ్బులు పొందొచ్చున్నారు. రుణాలు పొంది ఇప్పటి వరకు రెన్యువల్ చేసుకొని వారు ఏమైనా ఇబ్బందులుంటే సంబంధిత మండల వ్యవసాయధికారిని సలహాలు సూచనలు పొందాలని చెప్పారు. సంబంధిత బ్యాంకు మేనేజర్లను సంప్రదించి రైతులు తగిన వివరాలను పొందాలని సూచించారు.

ఎమ్మెల్యే డా.రాజయ్య ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని కునూర్ గ్రామానికి చెందిన ఇల్లందులో రాజేందర్ (38) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకుని స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మృతుడి పార్థివ దేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వారిలో ఎంపీపీ సుదర్శన్, స్టేషన్‌ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి



మండలంలోని దాసన్న గూడెం గ్రామంలో మంగళవారం మృతి చెందిన శివరాత్రి వెంకటయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పరామర్శించి ఓదార్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటయ్య కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ మున్సిపట్ల, బీఆర్ఎస్ మండల మహిళ నాయకురాలు తిపారపు రమ్య బాబురావు. లోకుంట్ల సుజన్ కుమార్, ఆరూరి కుమార్, మేడ స్వామి, మాజీ సర్పంచ్ బాబు, బొక్క మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఓడపెల్లి పుల్లయ్య

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కాంగ్రెస్ అధ్య క్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఓడపెల్లి పుల్లయ్యను కాంగ్రెస్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఆ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాక స్వామి, రెడ్డిరాజుల రమేష్, గ్రామ పార్టీ కార్యకర్తలు కట్ల యాదవ రెడ్డి, నారెడ్డి నర్సిరెడ్డి, బిళ్ళ రాంరెడ్డి, మరాఠి స్వామి, గుమ్మల పిచ్చయ్య, చింత సోమయ్య, కోతి నరేందర్, చింత యాదగిరి, చింత లక్ష్మయ్య, చింత ఎల్లయ్య, చింత కొండయ్య, యూత్ నాయకులు మరపల్లి మురళి, పులిపంపుల సురేష్, తీగల సురేష్, బజ్జూరి అజయ్, కొంగరి ఉమేష్, చింత నిఖిల్,గుండు మల్లికార్జున్, చింత అశోక్, చింత ఉపేందర్, ఓడపల్లి రామ్, జిలకర కిషన్, చింత ఉపేందర్, చింత సందీప్, మోలు గురి ప్రవీణ్,ఉమేష్, చింత అఖిల్, చింత ప్రదీప్, చింత సురేష్, చింత వంశీ, చింత లక్ష్మణ్, మచ్చ ఉమేష్, పనుగంటి చింటూ, మచ్చ సందీప్ పాల్గొన్నారు.

పటేల్‌గూడెం కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని జిల్లా ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిరా ఆదేశాల మేరకు అధ్యక్షతన పటేల్ గూడెం, నవాబు పేట్ బూడిద సదానందం ముఖ్య అతిథిగా జరిగిన నూతన గ్రామశాఖ అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షుడు పొన్నాల బుచ్చిరెడ్డి, ఉపాధ్యాక్షుడు,పెండ్లి శివకుమార్, ప్రధాన కార్యదర్శి పెండ్లి (పెద్దోళ్ళ) నాగయ్య, కోశాధికారి పెంతల నాగయ్య 15 మంది కార్యవర్గ సభ్యులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూస రాజిరెడ్డి, ఉపాధ్యాక్షుడు దేవరాయ సంపత్, ప్రధాన కార్యదర్శి:ఎడ్ల నాగేష్, కోశాధికారి బండ అరుణ్, 5 కార్యవర్గ సభ్యులు ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బనుక శివరాజ్ యాదవ్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బస్వగాని అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిటకోరు సంపత్, ఆదేశాల మేరకు కిసాన్ సెల్ అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు కమిటీలని గ్రామ పార్టీ సీనియర్ నాయకులు, భారీ ఎత్తున వచ్చిన గ్రామ పార్టీ యువ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఏన్నుకోవడం జరిగింది.

ప్రభుత్వ స్కీంలా..? బీఆర్ఎస్ పథకాలా..?

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రభుత్వ స్కీంలు బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆరోపించారు. మంగళవారం సీపీఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, అధ్యక్షత వహించగా సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ఆరు, మూడు నెలల ముందు ప్రకటించే పథకాలు మోసపూరిత పథకాలని వాటిని ప్రజలు నమ్మొద్దని అన్నారు. ఈ పథకాలనైనా 'గులాబీ' పథకాలుగా కాకుండా అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజలపై విపరీతమైన భారాలను మోపుతోందన్నారు. కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు రాయితీలిస్తూ సామాన్యలపై భారాలు వేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. 2018లో ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీ వడ్డీలకే సరిపోతుందన్నారు. వడ్డీలు చెల్లించకపోతే రుణమాఫీ వర్తించదని, కొత్త రుణాలు ఇవ్వమనడంతో రైతులు ప్రైవేట్‌గా అప్పుచేసి వడ్డీలు చెల్లించారన్నారు. రెన్యువల్ అయినా కాకపోయినా కొర్రీలు పెట్టకుండా 2018 నవంబర్ 11కు ముందు ఉన్న రుణాలన్నింటిని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, సెకండ్ ఏఎన్ఎంల క్రమబద్ధీకరణ, ఖాళీలకు తగినట్టుగా టీచర్ పోస్టుల భర్తీ తదితర సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. రక్షాబంధన్ కానుక పేరుతో కేంద్రం రూ. 200 గ్యాస్ ధరను తగ్గించిందని, అంతర్జాతీయంగా సహజ ముడి వనరుల ధరలు తగ్గిన దృష్ట్యా సిలిండర్ ధరను రూ. 400 తగ్గించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు
పెట్టుబడిదారులకు మాత్రం రాయితీలు
మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా
సీపీఐ(ఎం)జిల్లాకార్యదర్శి మోకు కనకారెడ్డి



పన్నులు, ధరల భారంతో దేశంలో పేదరికం పెరిగి 40 శాతం ప్రజానీకం పౌష్టికాహార లోపంతో ఇబ్బంది పడుతుందన్నారు. 67 ఏళ్లలో 14 మంది ప్రధానులు రూ.55.87 లక్షలకోట్ల అప్పులు చేస్తే మోడీ 9ఏళ్లలో రూ.100 లక్షల కోట్లు అప్పు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బాహటంగానే ప్రైవేటీకరిస్తున్నట్లు మోడీ ప్రకటించడాన్ని బట్టి కార్పొరేట్ శక్తులకు ప్రధాని ఎంతలా కొమ్ము కాస్తున్నాడో అర్థం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీకి నిధుల కోత, సహజ సంపదను పెట్టుబడిదారులకు కట్టబెట్టడం, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల పై దాడులు, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు మోడీ హయాంలో అధికమయ్యాయని తెలిపారు. ప్రజాస్వామ్యం అమలు కాని దేశాల్లో ప్రపంచంలోనే 112వ స్థానంలో మన దేశం ఉండటం గమనార్హం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ స్కీమ్‌లుగా మారాయని ధ్వజమెత్తారు. దళితబంధు పథకంలో ఒక్కొక్క ఎమ్మెల్యే రూ 3 లక్షల వరకు లంచం తీసుకున్నట్లు స్వయంగా సీఎం ప్రకటించినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలకు బదులుగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లాటరీ సిస్టం ద్వారా అర్హులను ఎంపిక చేయాలని కోరారు. రూ.లక్ష బీసీ పథకానికి జిల్లాలో 26,500 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 1500 మందికి చెక్కులు పంపిణీ చేశారని తెలిపారు. మైనార్టీలు 8,000 మంది దరఖాస్తు చేస్తే కేవలం 100 మందిని మాత్రమే ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత లోపిస్తుందని, అవి కేవలం బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని ఆరోపించారు. బచ్చన్నపేట మండలం చిన్నంచర్ల గ్రామ శివారులో ఉన్న 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కో ఆర్డర్ ను వెంటనే రద్దుచేసి అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు.

అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్ విశాలాక్షికి అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు రామగళ్ళ అశోక్, మినలాపురం ఎల్లయ్య, ఎడబోయిన రవీందర్ రెడ్డి, బైరగోని బలరాం, అన్నబోయిన రాజు, కంత్రి ఐలయ్య, బోదాసు సుధాకర్, బుర్రి సుధాకర్, మహంకాళి జనార్ధన్, బోడపట్ల బాలరాజ్, పర్వతం నరసింహులు, కడకంచి బాలరాజు, కడకంచి మల్లయ్య, యాదగిరి, పద్మ, సుజాత, శోభ, లక్ష్మి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

నవతెలంగాణ-జనగామ



సమాజంలోని ప్రతి వ్యక్తికీ గురువు దిక్సూచి లాంటివాడని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా తక్షణ పూర్వ జిల్లా గవర్నర్, మల్టిపుల్ జిల్లా సంయుక్త కార్యదర్శి లయన్ కన్న పరశురాములు అన్నారు. లయన్స్ క్లబ్ జనగామ బిబాయిస్ ఆద్వర్యంలో చౌడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం జరిగిన గురుపూజోత్సవంలో కన్నా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్లబ్ అధ్యక్షుడు లగిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సభలో కన్న పరశురాములు మాట్లాడుతూ గురువును ప్రతి ఒక్కరూ ఆరాధ్య దైవంగా భావించాలన్నారు. బీ బాయిస్ క్లబ్ సభ్యులు ఈ రోజు 12 మంది గురువులను సన్మానించడం అభినందనీయం అన్నారు. జిల్లా జి.యస్.టి. చైర్మెన్ ప్రముఖ న్యాయవాది ప్రసాద రావు, రీజియన్ చైర్మన్ కదిరె రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల వయ్యసు గల క్లబ్ రెండు దశాబ్దాల అనుభవం గల క్లబ్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులను అభినందించారు. సన్మాన గ్రహీతల పక్షాన స్పందించిన ప్రధానోపాధ్యాయుడు జి.రమేశ్ బాబు మాట్లాడుతూ లయన్స్ అంతర్జాతీయ సంస్థ పక్షాన జరిగిన సన్మానం మాకు మధురానుభూతి అని మేము మావృత్తిని నిబద్ధత, అంకితభావంతో చేయడానికి ప్రోత్సాహం అని అన్నారు. వీరితోపాటు ఉపాధ్యాయులు బి.రాజేశ్వర్,పి. సత్యనారాయణ, ఎం.శేషగిరి రావు, ఏ.శ్రీధర్,వి. శ్రీనివాసాచారి, ఐ.ఉమాదేవి, ఎం.ఉప్పలయ్య, ఎండి. కుద్దుసు, ఎల్.లాల్కు, వి.పద్మినిలను శాలువా, ధృవ పత్ర జ్ఞాపికతో ఘనంగా సన్మానం పొందారు. సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు తమ గ్రామాన్ని దత్తత తీసుకుని ఇక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులు, వీరికి సూచన చేసిన గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి చెరుకూరి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కన్న శ్రీనివాస్, కోశాధికారి డా. డి.శివశంకర్ రావు, సభ్యులు కే. శ్రీ కాంత్, రాజు, బాలకిషన్, పి.మధు, కే.రాకేశ్, గ్రామ సర్పంచ్ ఎం.రాజయ్య, చీటకోడురు సర్పంచ్ కొత్త దీపక్ రెడ్డి, మాజీ సర్పంచ్ దూడల సిద్దయ్య గౌడ్, పాఠశాల ఎస్ఎంసి చైర్మెన్ వై. పరశురాములు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన వంద మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్ బుక్స్ వితరణ చేశారు.

లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం సులభం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ

నవతెలంగాణ-జనగామ



లోక్ అదాలత్ ద్వారా రాజీ పడడానికి అవకాశం ఉన్న కేసుల పరిష్కారం సులభం అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ అన్నారు. ఈనెల 9వ తేదీన జనగామ కోర్టు ఆవరణలో నిర్వహించు మెగాలోక్ అదాలత్‌కు సంబంధించిన ఏర్పాట్ల సన్నాక సమావేశాన్ని మంగళవారం జిల్లా న్యాయవాదులతో స్థానిక కోర్టు ఆవరణలోనిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయవాదులకు తమ దగ్గర ఉన్న పెండింగులో రాజీ పడడానికి అవకాశం ఉన్న కేసుల పరిష్కారానికి దృష్టి పెట్టాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇది వరకు కోర్ట్ ముందుకు రాని కేసులు కానీ కోర్ట్‌లందు పెండింగ్‌లో ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే /రాజీ చేసుకునే వేదిక ఈ లోక్ అదాలత్. లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్‌కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందని చెప్పారు. లోక్ అదాలత్‌లో కేసు పరిష్కరించుకుంటే ఇరు వర్గాలు గెలిచినట్టేనని అన్నారు. ఈ లోక్ అదాలత్‌ల ద్వారా సమయం, డబ్బు వృథా కాకుండా ఉంటుంది అన్నారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్, యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సి.విక్రమ్, జూనియర్ సివిల్ జడ్జి ఈ.సుచరిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ నర్మదాతో పాటు జనగాం జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూరెళ్ల శ్రీనివాస్, ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో పతనం తప్పదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని ఈరవెన్నులో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, తిరుమలగిరి సర్పంచ్ బక్క పుల్లయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ రాబోవు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో ప్రజల అవసరాలు తీరేందుకు కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించిందని, ప్రజలు యువతి యువకులు మేధావులు విద్యార్థినీ, విద్యార్థులు మహిళలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈరవెన్నుగ్రామ పార్టీ అధ్యక్షునిగా బిర్రు సోమేశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ఉపాధ్యక్షునిగా గోనె అశోక్, కార్యదర్శిగా పొన్నాల రవిని ఎన్నుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కొమురోజు సోమన్న, సింగిరెడ్డి సత్తిరెడ్డి, గాదరి కుమార్, గోనె మహేందర్ రెడ్డి, అనుముల కుమార్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు రవికుమార్ ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన ఉద్యమకారుడికి అరుదైన గౌరవం దక్కింది. 2009 నుండి 2014 వరకు జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ కోదండరామ్‌లతో కలిసి క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ ప్రధాన భూమిక పోషించడంతో బహుజన సాహితి అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు రవికుమార్ ఎంపికయ్యారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండలం పాకాల గ్రామానికి చెందిన బిఎస్పి పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు జిలుకర రవి కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు నియామక పత్రాన్ని హైదరాబాదులో గల బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. మంగళవారం రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన ఉద్యమకారులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులను ప్రోత్సహించేందుకు బహుజన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డులకు ఎంపిక చేస్తుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించడంతో తెలంగాణ ఉద్యమకారుడిగా నేషనల్ అవార్డుకు ఎంపిక చేశారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అక్టోబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ నాలుగవ మహాసభలో అందిస్తారని తెలిపారు.



ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి పివిఆర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్‌పర్సన్ శ్రీలత రెడ్డి, పాఠశాల కరెస్పాండెంట్ వెంకట రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందానికి పాఠశాల తరఫున బహుమతులతో సన్మానం చేయడం జరిగింది.

సమాజ పురోగతికి ఉపాధ్యాయుల సేవలు కీలకం : సర్పంచ్

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఉపాధ్యాయులే సమాజ మార్గదర్శకులు సమాజ పురోగతికి ఉపాధ్యాయులు, వారి సేవలు కీలకమని సర్పంచ్ శ్రీమతి గాదెపాక సువర్ణ అయోధ్య పేర్కొన్నారు. మండలంలోని ఉప్పుగల్లులోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ద్వారా విద్యార్థులు ప్రేరణ పొంది చదువుతో పాటు మంచి నడవడికను అలవర్చుకొని సమాజంలో ఉన్నతులుగా రాణించాలన్నారు. తదుపరి ఉపాధ్యాయులను విద్యార్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు చిల్లర భగవంత్, ఉపాధ్యాయులు యస్.వెంకటపతి,కె.వెంకటేశ్వర్లు, కె.రంజిత్ కుమార్, టి.వెంకటేశ్వర్ రెడ్డి, యం.విజయేందర్ రెడ్డి, యస్.కిషన్, బి.బాలోజీ, పి.మధూకర్ రావు, టి.శివరాణి, బ్ని.రాజేందర్, బి.గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూనూరు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థి, ఎన్నారై శ్రీముచ్చ శ్యాంసుందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. వారి సోదరుడు భాస్కర్ రెడ్డి ద్వారా ఈ సన్మానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎల్లాచారి, దాత రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలయేసులో...

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఉపాధ్యాయులకు సన్మానం చేసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువును దైవంగా బావించే మన దేశంలో వారికి ఎల్లప్పుడూ సరియైన స్థానంలో సత్కరించాలని, ఎవరు ఏ వృత్తిలో స్థిరపడ్డ వారు గురువు నుండి అక్షరాలు నేర్చుకొని వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజా, మదన్మోహన్, మహేష్, పాషా, కృష్ణ, మాధవి, అనిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అఫ్ సేవా భారతి ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-పాలకుర్తి

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల సుధా టెక్నో స్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా భారతి ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, జోన్ చైర్మన్ నంగునూరి రవీందర్, పూర్వ జోన్ చైర్మన్ చెన్నూరి వెంకటేశ్వర్లు, క్లబ్ బాధ్యులు నీలిమ, విమల దేవి, లక్ష్మి లతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మరోవైపు విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది సమాజ దిక్సూచిలుగా ఉపాధ్యాయులే ప్రధాన భూమిక పోషిస్తున్నారని మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, సద్గురు సేవా ఫౌండేషన్ అధ్యక్షులు నిత్య నిర్మలానంద డాక్టర్ సెలవోజు చంద్రమౌళిలు అన్నారు. మండలంలోని చెన్నూరు, తొర్రూరు, విసునూరు, మల్లంపల్లి పాఠశాలలతో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి తోడ్పడే వారు ఉపాధ్యాయులు లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గిరగాని హేమలత కుమారస్వామి గౌడ్, పుస్కూరి పార్వతి రాజేశ్వరరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం గడి మైసమ్మ బురుజు కూల్చివేత

కేసు నమోదు చేయాలి, భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలి, మంత్రి దయాకర్ రావు స్పందించాలి

సీపీఐ (యంయల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్

నవతెలంగాణ-పాలకుర్తి



గుప్త నిధుల కోసం గడి మైసమ్మ బురుజును కూల్చి వేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ (యంయల్) జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో బుజేందర్ మాట్లాడుతూ పాలకుర్తి బొడ్రాయి వద్ద ఉన్న చారిత్రక ప్రాధాన్యత కలిగిన గడి మైసమ్మ బురుజును స్వార్థ ప్రయోజనాల కోసం కూల్చివేశారని, బురుజును కూల్చివేయడంలో కుట్ర కోణం ఉందని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో, స్వాతంత్రోద్యమ కాలంలో దోపిడీ పీడనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కోరుతూ అలనాటి పోరాట యోధులు గడి మైసమ్మ బురుజుపై జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తిని చాటారని గుర్తు చేశారు. ప్రజల పోరాటాలకు, చైతన్యానికి, చరిత్రకు, సంస్కృతికి చిహ్నంగా ఉన్న బురుజును తొలగించడం అంటే ప్రజలను అవమాన పరచడమేనని అన్నారు. ఆ బురుజు వద్ద ప్రజలు ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు నిర్వహిస్తారని, గడి మైసమ్మకు పూజలు చేస్తారని, బురుజును తొలగించి ప్రజల విశ్వాసాలపై నమ్మకాలపై దాడి చేశారని తెలిపారు.పాలకుర్తిని ఒకవైపు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తూనే మరోవైపు చారిత్రక కట్టడాలను, చారిత్రక ఆనవాళ్లను, సాంస్కృతిక వారసత్వ సంపదను అధికార పార్టీ అండదండలతో తొలగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. బురుజును తొలగిస్తున్న సమాచారం తెలుసుకొని పంచాయతీ కార్యదర్శి కూల్చివేత పనులను నిలిపివేయించగా, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో అర్ధరాత్రి బురుజును తొలగించడం వెనక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. రాత్రిపూట తొలగించడం వల్ల గుప్త నిధుల కోసం తవ్వారని అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బురుజును తీసివేయడానికి ఉపయోగించిన జెసిబిని, ట్రాక్టర్లను సీజ్ చేయాలన్నారు. బురుజు ఉన్న స్థలాన్ని కాజేయడం కోసం గడి మైసమ్మ బురుజును తొలగించారని స్థానికులు చెప్పారని, బురుజు స్థలాన్ని అన్యక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని, దానిని ప్రజా అవసరాల కోసం ఉపయోగించాలని డిమాండ్ చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించాలని, లేకుంటే ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పాలకుర్తి మండల కార్యదర్శి జీడి సోమయ్య, జిల్లా నాయకులు రజిత, శివప్రసాద్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టకు విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడిచర్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు గండి ప్రవీణ్ (మహా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు) స్వచ్ఛందంగా ఐదు వేల రూపాయల విరాళం మంగళవారం కమిటీ సభ్యులకు అందజేశారు. కమిటీ సభ్యులు ప్రవీణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



పూనాస పంటలకు జీవం పోసిన వర్షం..



నవతెలంగాణ-మరిపెడ

వ్యవసాయం రంగంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో నాటిన పత్తి, మొక్కజొన్న, కంది, నువ్వులు, పెసర, వేరుశనగ తదితర పంటలకు సరైన నీరు అందక వాడిపోయి ఎండిపోయే దశకు వచ్చింది.దీంతో సోమవారం, మంగళవారంఅకస్మికంగా కురిసిన వర్షానికి పునాస పంటలకు పునర్ పునర్జీవం పోసినట్టు అయిందనీ మండలంలోని పలువురు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక వర్షం లేకపోవడంతో పంటలకు చీడపురుగు, పేను బంక, తదితర ప్రభావంతో పంటలు దెబ్బతిన్న పరిస్థితి ఏర్పడిందనీ రైతులు వాపోతున్నారు. ఇప్పటికే మరిపెడ, తాళ్ల ఉకల్, బురహాన్ పురం, తానంచర్ల, నిలుకుర్తి,రాంపురం, తదితర ప్రాంతాలలో మిర్చి, పత్తి పంటకు ఎయిర్ కుళ్ళు వైరస్ సోకినట్లు రైతులు తెలిపారు. సరైన వర్షాలు లేకపోవడంతో పంటలపై చీడ పురుగులు వృద్ధి చెందుతున్నాయన్నారు.

యాదవుల ఆర్థిక అభివృద్ధి కోసమే గొర్రెల పంపిణీ

ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



నవతెలంగాణ-మరిపెడ

యాదవుల అభివృద్ధి కోసమే గొర్రెల పంపిణీని సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టారని డోర్నకల్ శాసన సభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగృహంలో మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబుతో కలిసి మండలం బాల్నిధర్మారం గ్రామానికి చెందిన 24 మంది యాదవులకు గొర్రెలను మంజూరు చేస్తూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను, నన్ను మళ్లీ ప్రజలు గొప్పగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుగులోతు లక్‌పతి, సూరయ్య, యాదగిరి, బాలిధర్మారం గ్రామానికి చెందిన యాదవులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-మహబూబాబాద్

టీచర్స్ డే సందర్భంగా మహబూబాబాద్ మండలం లక్ష్మీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరూ అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హిందీ టీచర్ షేక్ అలీ మాట్లాడుతూ... సమాజాన్ని నిర్మించేది ఉపాధ్యాయులు అని, అటువంటి ఉపాధ్యాయులపై గౌరవం, ప్రేమలతో కలిగి ఉండాలని కోరారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యతో జీవితాన్ని ఇస్తారని అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరేవరకు విశ్రమించవద్దని గొప్ప వ్యక్తిగా సమాజంలో పేరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం టీచర్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి : జేఏసీ



నవతెలంగాణ-నరసింహులపేట

విద్యా శాఖలో సమగ్ర శిక్ష పథకం ద్వారా మండల కేంద్రంలో వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, అంత వరకు కనీస వేతన స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్షా జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో ధర్నా, నిరసనలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం నర్సింహులపేట, దంతాలపల్లి మండలాల్లో పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ ధర్నా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. విద్యా శాఖలో 15 సంవత్సరాలుగా అన్ని రకాల విద్యార్హతలతో ఎంపికై విద్యా శాఖలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తూ, విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ అతి తక్కువ వేతనాలతో పని చేయడం జరుగుతుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్పీలు, మహంకాళి వీరన్న, గుగులోత్ నాగేశ్వర్ రావు, బైరోజు నరహరి, దాసరోజు శేషుకుమార్, జక్కి రవి, వళ్లపు కవిత, చిలుకమారి మురళిమోహన్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు శారున్, లక్ష్మీ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు బ్రహ్మదేవర ప్రవీణ్‌కుమార్, మెసెంజర్ సైదులు పాల్గొన్నారు.

హెచ్ఐవి, టీబీ, సుఖ వ్యాధుల బారిన పడకుండా

సంపూర్ణ సురక్ష కేంద్రం కృషి : రమేష్



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి పిహెచ్‌లో డాక్టర్ సురేష్ అధ్యక్షతన జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని సంపూర్ణ సురక్ష కేంద్రం అందించే సేవలు గురించి క్లుప్తంగా మంగళవారం వివరించారు. ప్రస్తుత సమాజంలో హెచ్ఐవి, సుఖవ్యాధులు, చర్మ వ్యాధులు, టీబీ బారిన పడకుండా ఉండడం కోసం సంపూర్ణ సురక్ష కేంద్రం కృషి చేస్తుందని చెప్పారు. ఎవరైనా హెచ్ఐవి బాధితులు ఉన్నట్లయితే వారి పైన వివక్షత చూపించినట్లయితే ఏఎసిటి-2017 పార్లమెంట్ చట్టం ప్రకారం వారిపై కఠినమైన చర్యలు 2 సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించబడునని చెప్పారు. హెచ్ఐవి ఉన్నట్లయితే మందులు వాడాలని, మరింత సమాచారం కోసం జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1097కు ఫోన్ చేసి సమాచారం పొందాలని, వారి కోసం ప్రభుత్వ స్కీమ్స్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, సిహెచ్ఓ, ఎంఈఓ, ఎంపీహెచ్ఎస్, మండలంలోని అన్ని గ్రామాల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వీల్ చైర్ అందజేసిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రానికి చెందిన వికలాంగ బాలుడు శ్రీరాం నికితేష్ పుట్టుకతో వికలాంగులు. తల్లిదండ్రులు శ్రీరాం చెందర్, జయలక్ష్మి కుమారుని ఆరోగ్యరీత్యా అనేక ఆసుపత్రిలో చూపించి సుమారు పది లక్షల వరకు ఖర్చు పెట్టారు. నికితేష్ నడవలేని పరిస్థితిని అర్థం చేసుకొని హోప్ స్టెప్స్ ఫౌండేషన్ వారు ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి వీల్ చైర్ దాతగా రిటైర్డ్ జడ్జ్(రిటైర్ లేబర్ కమిషనర్) కూరాకుల భారతి స్పందించి దాతగా ముందుకు వచ్చి పదివేల రూపాయలు తన సొంత ఖర్చులతో వీల్ చైర్ మంగళవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం ఎస్సై కోకిల తిరుపతి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని, పేద వారికి ఏ సమస్య వచ్చినా నా వంతుగా సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్, సభ్యులు కుర్రే శ్రీనివాస్, టంగ్లపల్లి శ్రీరామ్, దుర్గా రమేష్, జిలుకర శ్రీకాంత్, చెరుకుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తిలో తెలుగు దేశం సత్తా చాటుతాం

టీడీపీ మండల అధ్యక్షుడు బైన బిక్షపతి

నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే సార్వత్రిక ఎన్నిక ల్లో పాలకుర్తి నియోజకవ ర్గంలో తెలుగుదేశం పార్టీ స త్తా చాటుతామని టీడీపీ మండల అధ్యక్షుడు బైన బి క్షపతి అన్నారు. మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామంలో మంగళవారం పా లకుర్తి నియోజకవర్గ స్థాయి టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి, తొర్రూరు మండలాల అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న, బోగ భాస్కర్‌తో కలిసి మాట్లాడారు. ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడు తూ అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తున్న బీఆర్ఎస్ పాలకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అహల్య కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాషబోయిన యాకయ్య, తెలుగు యువత అధ్యక్షుడు శనిగరం యాకాంబ్రం, పాలకుర్తి కార్యదర్శి గుగులోతు రమేష్, టీఎన్ఎస్ఎఫ్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పలుసాది ఉపేందర్, గ్రామ అధ్యక్షుడు పెద్ది అనిల్, పాషం యాకయ్య, సోమ వీరన్న పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి









నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. సీపీఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ పేదలపై భారాల మోపే ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధిక ధరలను నియంత్రించాలని రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. ధరలు పెంచడంతో దారిద్ర్యం, నిరుద్యోగం పెరుగుతుంటే ఆదానీ, అంబానీ కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలను బీఆర్ఎస్ నాయకులకే కట్టబెడుతూ ప్రభుత్వ పథకాలను నీరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల ఎంపికలో ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకుల జోక్యాన్ని తగ్గించి గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు గౌని వెంకన్న, గుండు సురేష్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి : సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దుండి వీరన్న

మరిపెడ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. మంగళవారం సీపీఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా సీపీఎం, సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానికతహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దుండి వీరన్న మాట్లాడుతూ పేదలపై భారాల మోపే ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థత పాలనకు చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అధిక ధరలను నియంత్రించాలని రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ప్రధాని మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నల్లధనం వెలికి తీసి ప్రజల జంతన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామనీ వెయ్యక పోగా ప్రజలపై అధిక ధరలు విపరీతంగా పెంచుతున్నారని ఆరోపించారు. సీఐటీయూ జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం బిల్డింగ్ రంగ కార్మికులకు టూ వీలర్స్ ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదని, తక్షణమే బిల్డింగ్ కార్మికులకు టూ వీలర్స్, కార్మిక బంధు, గృహలక్ష్మి పథకాలను, 50 సంవత్సరాలు దాటిన బిల్డింగ్ కార్మికులకు పెన్షన్, వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు జిల్లాఅధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండల ఉపాధ్యక్షులు యాదగిరి, జినక రామ్మూర్తి, జామ్మూర్తి,సైదులు మురళి శ్రీను, పటాన్ పాష, ఇస్లావత్ సుధాకర్, లింగన్న,అమిర్, శ్రీరాములు, జినక సైదులు, బాబు, శ్రీను, అమిన్, తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణ చట్టం చేయాలి : రాంమూర్తి

మహబూబాబాద్ : ధరలనియంత్రణ చట్టాన్ని తీసుకు రావాలని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి ప్రభుత్వాలని డిమాండ్ చేశారు.మంగళవారం మహబూబాబాద్ మండలం మాదాపురం మల్యాల గ్రామాలలో ఎర్ర జెండాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఆరిక అసమానతలపై నిరసన గళాన్ని వినిపించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ కార్యదర్శి రామ్మూర్తి మాట్లాడుతూ నిత్యవసర సరుకులు సామాన్య ప్రజలు కొన లేని స్థితిలో ఉన్నారని రామ్మూర్తి అన్నారు. ఆయిల్ కంపెనీలతో కేంద్ర ప్రభుత్వం కుమ్మక్కై పెట్టుబడుదారులకు లాభాలు చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి పేద ప్రజల్ని మధ్యతరగతి ప్రజానీకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, లేని యెడల రానున్న రోజుల్లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాలు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఆందోళన పోరాటాలలో పాల్గొనాలని రామ్మూర్తి ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంపటి యాకయ్య, నూకల లింగన్న, బొడ్డుపల్లి బ్రహ్మం, కోల కళ్యాణ్,పేరం వెంకన్న, సంద నరసింహారావు, దిండి రాములు, మల్లయ్య,శంకర్, మల్లయ్య, వినయ్ కుమార్, కుడిదల రాములు, దిండి నరసయ్య, బందెల చెన్నయ్య, వెంకన్న తదితర ప్రజలు కార్మికులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పై ధరలు తగ్గించాలి

కేసముద్రం రూరల్ : కేసముద్రం విలేజి, ఎన్టీఆర్ నగర్ లోని సీపీఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై, పెంచిన వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యవసర వస్తువులపై ధరలు తగ్గించాలని నిరసన తెలిపారు. అనంతరం సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజలపై భారాలు మోపుతూ ప్రజానీకాన్ని ఇబ్బందులకుగురిచేస్తున్నారన్నారు.500 రూపాయలు ఉన్నటువంటి గ్యాస్‌ధరను 1200 పెంచి ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా 200 రూపాయలు తగ్గించి చేతులు దులుపుకున్న కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలుపెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టి కృష్ణ,లింగాడపు కుమార్, పాల్వాయి జయమ్మ సోమారపు సామెల్, ముత్తమ్మ, శారద, శివరాత్రి సురేష్, ఉపేంద్ర, వల్లపు రాజేష్, పోషాలు, రాజు పాల్గొన్నారు.

విత్తన కంపెనీ నుంచి రైతులకు నష్టపరిహారం

56 మంది రైతులకు న్యాయం

నవతెలంగాణ-తొర్రూరు

నకిలీ ఆడ, మగ వరి విత్తనాలు అంటగట్టిన కంపెనీ నుంచి వినియోగదారుల సమాచార కేంద్రం చొరవతో రైతులకు నష్టపరిహారం దక్కింది. వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో బాధిత రైతులకు కంపెనీ ప్రతినిధి రాజు నుంచి పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింహులపేట మండలం పిచ్చిరాం తండాకు చెందిన భూక్య శంకర్, భూక్య రాజులు బేర్ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి రబీ సీజన్‌లో ఆడ, మగ వరి విత్తనాలు కొనుగోలు చేశారు. ఆ సమయంలో కంపెనీ ప్రతినిధులు ఎకరానికి 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని నమ్మించారు. ఐదున్నర ఎకరాల్లో నాటు వేశారు. సాగు కోసం ఎకరానా రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు. కంపెనీ ప్రతినిధులు చెప్పిన దానికి విరుద్ధంగా ఎకరానా 3 నుంచి 4 క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చింది. 5 ఎకరాలకు సుమారు 70 క్వింటాలు రావలసిన దిగుబడి కేవలం 20 క్వింటాలు మాత్రమే రావడంతో మోసపోయిన బాధిత రైతులు వినియోగదారుల సమాచార కేంద్రం ఇన్చార్జి సుధాకర్‌ను ఆశ్రయించారు. నాసిరకం విత్తనాలు అంటగట్టిన కంపెనీకి సుధాకర్ నోటీసు పంపించాడు. దీంతో స్పందించిన కంపెనీ ప్రతినిధులు ఎకరాన రూ. 40 వేలు ఇచ్చేందుకు అంగీకరించారు. నరసింహులపేట మండలంలో మొత్తం 56 మంది రైతులకు బేర్ కంపెనీ నుంచి పరిహారం అందిందని సుధాకర్ తెలిపారు. మరో కేసులో భవ్యశ్రీ చిట్ ఫండ్ నుంచి నెల్లికుదురు మండలానికి చెందిన మోహన్ రావుకు చిట్ ఫండ్ కంపెనీ నుంచి రూ. 13.50 లక్షల పరిహారం అందిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతుల సంతోషం వ్యక్తం చేశారు. రైతులను మోసం చేసే కంపెనీలపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయుడు రవీందర్‌కు సన్మానం



నవతెలంగాణ-బయ్యారం

ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మండల పరిధిలోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత రవీందర్ నాయక్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్‌కు వారి మిత్ర బృందం అభినందనలు తెలియజేశారు.

సబ్బండ కులాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే రెడ్యా నాయక్



నవతెలంగాణ-చిన్నగూడూరు

సబ్బండ కులాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని జయ్యారం మన్నెగూడెం, మంగోళీగూడెం, మేఘ్యతండా గ్రామాలలో సీసీ రోడ్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో మూడు నెలల నుండి 400 తండాలు, 100 గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి చేసిన పనులను తెలుపుతూ ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా చేపడుతున్నట్లు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు రూ.200 వందల కోట్ల రూపాయలు వెచ్చించామన్నారు. మరోసారి సేవ చేసే భాగ్యం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వల్లూరి పద్మా వెంకట్ రెడ్డి, రైతుసమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మంగపతి రావు, మండలాధ్యక్షుడు రామ్ సింగ్, వెంకట్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి, అయుబ్ పాషా, చెన్నారెడ్డి, ధారాసింగ్, వైస్ ఎంపీపీ వీరయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు మోసిన్ బేగ్, సర్పంచులు వెంకటరమణ,రాధా ముత్తయ్య నవీన్,ఉపేందర్, యూత్ అధ్యక్షుడు మురళి, మండల మహిళా అధ్యక్షురాలు నిరూపమ, సురేష్ ఎమ్మార్వో, ఎంపీడీవో శ్యాంసుందర్, అధికారులు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో టీచర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్‌లోని కృష్ణవేణి టాలెంట్, కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బాలాజీ గార్డెన్స్‌లో ఘనంగా టీచర్స్ డే సెలెబ్రేషన్స్ నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించినట్లు తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రీతీ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్‌లు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగుమందుల షాపుల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని పలు ఎరువులు, పురుగు మందుల షాపులను మండల వ్యవసాయ శాఖ అధికారి బానోత్ రాంజీ నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా అభిలాష ఫెర్టిలైజర్ షాపు,సుజాత ఫెర్టిలైజర్ షాపు, అన్నదాత ఫెర్టిలైజర్ షాపు, శ్రీ లక్ష్మీ గణేష్ షాపులలో ఓ ఫామ్, ఫెర్టిలైజర్ రికార్డ్స్, రైతుల బిల్ బుక్స్, పీసీలను పరిశీలించడం జరిగినది. తనిఖీ సమయంలో అభిలాష, శ్రీ లక్ష్మీ గణేష్ షాపులలో ఆర్గానిక్ పోటోస్, ఆర్గానిక్ డీఏపీలను అమ్మకం నిలుపుదల చేయడం జరిగిందని, స్టాప్ ఫర్ సేల్ రిమార్క్స్‌గా రికార్డ్‌లో పెట్టడం జరిగిందని తెలిపారు. లైసెన్సులో ఓ ఫామ్ ఇన్క్లూడింగ్ చేయించిన తర్వాతనే అమ్మకం చేయాలని ఇద్దరు షాపు యజమానులకు నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రెండు షాపుల్లో కలిపి దీని విలువ 52,000 విలువ ఉంటుందని నిర్ధారించడం జరిగిందని పేర్కొన్నారు. మండలంలోని మిగతా షాపుల యజమానులు కూడా నిర్లక్ష్యం వహించకుండా ఏ ప్రోడక్ట్ అయితే వ్యాపారం చేస్తున్నారో దానికి సంబంధించిన ఓ ఫామ్‌లో, పిసిఎస్ అమెండ్మెంట్ చేయించుకోవాలని, అమెండ్మెంట్ చేయించుకోని డీలర్ల మీద చర్యలు సిఫారసు చేయబడునని లేదా షాపు సీజ్ చేయబడునని, సొసైటీ, ఆగ్రోస్ రైతుసేవ కేంద్రంలో కూడా ఈ పాస్ మిషన్‌లో, గ్రౌండ్ బ్యాలెన్స్ డిఫరెన్స్ లేకుండా సరిచేసుకోవాలని, ఈ పాస్ మిషన్‌లో గ్రౌండ్ బ్యాలెన్స్ సరి చేయని లేదా క్లియర్ చేయని డీలర్లకు సోకాస్ నోటీసులు జారీ చేయడం, ఎరువుల కేటాయింపు జరగదని హెచ్చరించారు.



ఘనంగా టీచర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం టీచర్స్ డే సందర్భంగా సర్పంచ్ బానోత్ నీలమ్మ రామునాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆదినారాయణ, ఎస్ఎంసి చైర్మన్ మందనపు రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు...

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో టీచర్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కోటేష్ పూలదండ వేసి అనంతరం అతని యొక్క గొప్పతనం గురించి అనేక విషయాలు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోతుల నివారణకు సహకరించండి

పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణంలో రోజురోజుకు పందులు, కుక్కలు, కోతుల బెడద ఎక్కువ అవుతున్న దృష్ట్యా వాటి నివారణ చర్యలకు కౌన్సిలర్లు సహకరించాలని చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కోరారు. మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిలర్లతో అత్యవసర సమావేశం నిర్వహించగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. పట్టణంలో పందులను వేరే ప్రాంతానికి తరలిస్తున్న సమయంలో పందుల యజమానులు వచ్చి అడ్డుకోవడం జరుగుతుందని, స్థానిక కౌన్సిలర్ల సహకారంతో తరలించుటకు చర్చించారు. అలాగే కుక్కలు పెరగకుండా ఇప్పటివరకు ఏబీసీ సెంటర్‌లో 3452 కుక్కలకు ఆపరేషన్ చేయడం జరిగిందని కుక్కలను ఎక్కడపడితే అక్కడ వదిలేయకుండా కౌన్సిలర్లు, అధికారులతో సమీక్షించారు. కోతులను పట్టణం నుండి అటవీ ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్ల కొరకు కౌన్సిలర్లతో చర్చించారు. ఈ సమావేశంలో డీఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు సుర్జపు సోమయ్య, అజయ్ సారథి,వార్డు కౌన్సిలర్లు గుగులోత్ బాలునాయక్, పోతురాజు రాజు, మార్నేని శ్రీదేవి, గద్దె నీరజ, విజయమ్మ, హరిసింగ్, జగన్, కో ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

రెండు తలల దూడ జననం



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని కోమటిపల్లి శివారు గిరిజన కోకియాతండాలో బానోతు సుందరకు చెందిన గేదె రెండు దూడలకు జన్మనిచ్చింది. అందులో ఒక దూడకు రెండు తలలు ఉన్నవి. దూడలు పుట్టిన కొద్ది నిమిషాలకే అవిమరణించాయి. ఈ వింత దూడలనుచూడడానికి జనాలు పక్క గ్రామాల నుండి వస్తున్నారు. బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పినట్లుగా వింత జీవులు జన్మిస్తున్నాయని జనాలు అనుకుంటున్నారు.

భారీ వర్షాలతో అధికార యంత్రాగం అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్, మంత్రి

నవతెలంగాణ-మహబూబాబాద్

భారీ వర్షాల దృష్ట్యా జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లు, ఎస్పీలు, అధికారుల అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల్లోని చెరువులు, పూర్తిగా నిండిన జలాశయాల్లో నీటిమట్టాలను పర్యవేక్షిస్తూ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు శిథిలావస్థ భవనాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి వెళ్లొద్దని మంత్రి సత్యవతి రాథోడ్ విజ్ఞప్తి చేశారు. వర్షాలతో వాగులు పొంగిపొర్లిపోతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక నేడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ ఫోన్‌నెంబర్ 7995074803కు కాల్ చేయాలని, 24గంటలు జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందన్నారు.

ఉపాధ్యాయ అవార్డుల ఎంపిక పారదర్శకంగా జరగలేదు



నవతెలంగాణ-కొత్తగూడ

ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ఇచ్చిన అవార్డుల ఎంపిక పారదర్శకంగా జరగలేదని టీఎస్ ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం విమర్శించారు. ఐటీడీఎ ప్రకటించిన ఉపాధ్యాయ అవార్డులు పారదర్శకంగా నిర్వహించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు సక్రమంగా వెళ్ళని ఉపాధ్యాయులకు అవార్డులు ఎలా ఇస్తారన్నారు. ఇప్పుడు ప్రకటించిన అవార్డుల వల్ల నిజాయితీగా పనిచేసే ఉపాధ్యాయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ప్రస్తుతం ప్రకటించిన అవార్డులను రద్దు చేసి మళ్ళీ పారదర్శకంగా సర్వే చేసి నిజాయితీగా విద్యబుద్దులు నేర్పే ఉద్యోగులను పారదర్శకంగా ఎంపిక చేసి అవార్డులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంట సూర్యనారాయణ, టీఎస్ ఏటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వాసం కృష్ణ, టీఎస్ యూటీఎఫ్ మండల అడ్వయిజర్ కమిటి సభ్యులు మద్దెల హరినాదం, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు జోగా రవికుమార్, రేగా పాపారావు, సుంచ రమేష్, ఐలబోయిన జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

11 నుండి అంగన్ వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె



నవతెలంగాణ-గార్ల

అంగన్‌వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) మండల అధ్యక్షురాలు తాళ్లూరి పద్మ కోరారు. అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించాలని జెఏసి ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు ముందస్తు నోటీసును మంగళవారం తహశీల్దారు స్వాతి బిందుకు అందజేశారు.

ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ అంగనవాడీల సమస్యలు పరిష్కారించేంత వరకు సమ్మె కొనసాగుతుందని ఈ సమ్మెలో అంగన్ వాడీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకులు వి.సుజాత,బి.కృష్ణ కుమారి, బి.సరిత, కె.వసంత, విక్టోరియా, నీలా తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా రమేష్

నవతెలంగాణ -మహాముత్తారం



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధి ఆశ్రమ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా పలువురిని ఎంపిక చేశారు. ఇందులో మహాము త్తారం మండలం ఆశ్రమ ఉన్నత పాఠశాల మాదారంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ జె రమేష్ ఎంపికయ్యారు. మంగళవారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో అధికారులు ఆయనను సన్మానించి సత్కరించారు.

గణిత ఉపాధ్యాయుడు యాప సమ్మయ్యకు సన్మానం

నవతెలంగాణ-గోవిందరావుపేట



కర్లపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు యాప సమ్మయ్య ఐటీడీఏ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ పీఓ అంకిత్ డీడీ పోచం, డిప్యూటీ డీఈవో, సారయ్య ఏసీఎంఓ రవీందర్, జీసీడీఓ పెనక సుగుణ ఆధ్వర్యంలో ఆయయను ఘనంగా సన్మానించారు. గణితంలో వందకు 100 శాతం ఫలితాలు సాధించడంతోపాటు వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సమ్మయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తి శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని ఐటీడీఏ పీఓ అంకిత్ తెలిపారు. ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం ఆధ్వర్యంలో జిల్లాల వారీగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ములుగు జిల్లా నుండి 20 మంది, మహబూబాబాద్ నుండి 15మంది, భూపాలపల్లి నుండి 8మంది, వరంగల్ హనుమకొండ, జనగామ నుండి 10మంది ఆయా గురుకులాల పాఠశాలల నుండి 11 మంది ఉపాధ్యాయులను, లెక్చరర్లను ఎంపిక చేశారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించారు. అనంతరం పీఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు స్నేహితుడిగా, మార్గదర్శకునిగా ఉంటూ విద్యా బోధన కొనసాగించాలన్నారు. విద్యార్థులను సరైన మార్గంలో నడిపించి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ సారయ్య ఏసీఎంఓ కోడి రవీందర్, ఏపీసీఎంవో భాగ్య జీసీడీఓ సుగుణ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నైపుణ్యత ఉంటే అవకాశాలు అనేకం..

నవతెలంగాణ-కాటారం

విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో నైపుణ్యత ప్రదర్శిస్తే అవకాశాలు మెండుగా ఉంటాయని ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీవో అంకిత్ తెలిపారు. ఐటీడీఏ కాటారం యూత్ ట్రైనింగ్ సెంటర్ కేంద్రంలో జాబ్ మేళా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వివిధ మండలాల నుండి 156మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. 9 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై 123 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించొచ్చని అన్నారు. ప్రస్తుతం అవకాశాలు రానివారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. పట్టుదల ఉంటే మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఏపీవో జే వసంతరావు, జేడీఎం కొండలరావు, అధికారులు సతీష్, సుధాకర్, రాజ్ కుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు..

ఐసీటీసీని ఐఈసీ డిప్యూటీ డైరెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఐసీటీసీని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి డిప్యూటీ డైరెక్టర్(ఐఈసి) జీ నర్సింహారెడ్డి మంగళవారం పరిశీలించారు. సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి 2024 వరకు సంపూర్ణ సురక్ష హెచ్ఐవీ ఎయిడ్స్ అవేర్నెస్ క్యాంపెయిన్ స్టేజ్ 2 కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని ఆయన సూచించారు. పరీక్షలను పెంచాలని, పాజిటివ్ వ్యక్తులను గుర్తించాలని, వారిని, వారికి గల లింకు సిస్టంను మందులు వాడేవిధంగా లింకేజీ చేయాలని సూచించారు. పాజిటివ్ గల ప్రాంతాలను గుర్తించి బాధితులకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. హెచ్ఐవి, టీబీ, సుఖ వ్యాధులతోపాటు సంబంధిత వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలను పెంచాలని సూచించారు. మరింత సమాచారం కోసం 1097 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించొచ్చని అన్నారు. ఆయన వెంట ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కరీంనగర్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ కే సురేందర్ రెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్, ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్, ల్యాబ్ టెక్నీషియన్లు తెర్లుమద్ది శ్రీనివాస్, అన్నపూర్ణ ఉన్నారు.

13న ధ్వజస్తంభం ప్రతిష్టాపన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధి కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన ఈనెల 13వ తేదీన ఉన్నదని, కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం సంబంధిత పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు, పాలకమండలి సభ్యులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆలయ ఈఓ మహేష్, ధర్మకర్తలు కలికోట దేవేందర్, అడుప సమ్మయ్య కామిడీ రాంరెడ్డి, అర్చకులు నాగేష్ శర్మ, కృష్ణమూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు



నీట్ విద్యార్థికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పేదరికం చదువుకు అడ్డు కాదని జంగేడు పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. భూపాలపల్లి మండలం జంగేడు ఉన్నత పాఠశాలలో మెరుగైన విద్యను అభ్యసించి నీట్‌లో మంచి ర్యాంకు సాధించి మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించిన పోతూనూరి రవితేజను మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... జంగేడు పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. అన్ని మౌలిక వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో తల్లితండ్రులు వారి పిల్లలను చేర్పించాలని కోరారు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్ రెడ్డి కలిసి రవితేజకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్ లో కూడా ఎంబీబీఎస్ చదువుకోవడానికి తోడ్పాటు అందిస్తానని భరోసా ఇచ్చాడు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

అంగన్‌వాడీ సెంటర్లలో అందించే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించాలని భూపాలపల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రాంనగర్ అంగన్‌వాడీ సెంటర్లో పోషక పదార్థ మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పోషక పదార్థాలు అందించడం వల్ల పిల్లల్లో భవిష్యత్తులో అంగవైకల్యం , విటమిన్‌ల లోపం, అనేక ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. తల్లిదండ్రులు విధిగా పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అరుణ, ఉమామహేశ్వరి, ఆయాలు పాల్గొన్నారు.

కిష్టారావుపేటలో పోలీసుల కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధి కృష్ణరావుపేట గ్రామంలో ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై మాట్లాడారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిషేధిత పదార్థాలైన గుట్కా గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు చేపడతామన్నారు. యువత ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ, సిఆర్పిఎఫ్ మరియు సివిల్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలను నియంత్రించాలి : సీపీఐ(ఎం)

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ-భూపాలపల్లి



కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచుతున్న అధిక ధరలను నియంత్రించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించి ఉపాధి కల్పన చేపట్టాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసగించాడని విమర్శించారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, కిరోసిన్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచారన్నారు. మోడీ కేవలం కార్పొరేట్ శక్తులకు మాత్రమే ఊడిగం చేస్తున్నాడని అన్నారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాడన్నారు. దళితులు గిరిజనులు, మైనార్టీల హక్కులను కాలరాస్తున్నారన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి కుటిలయత్నాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. జీరో అకౌంట్ హోల్డర్లకు రూ.15 లక్షలు ఇస్తామని పైసా కూడా జమచేయలేదన్నారు. రాష్ట్ర విభజన హామీలైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా, బయ్యారంలో ఉక్కు, ములుగులో గిరిజన యూనివర్సిటీ, నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏ ఒక్కటీ కూడా అమలు చేయలేదన్నారు. మోడీ అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 7న జిల్లాలోని 12 మండలాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో రవికుమార్, వెలిశెట్టి రాజయ్య సురేషు సుజాత స్వర్ణ, రాకి, అనూష, సారయ్య, రాజశేఖర్, పున్నం తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనాలు అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్

జిల్లా ఉపాధ్యక్షులు రవిగౌడ్

నవతెలంగాణ - ములుగు



ఆశావర్కర్స్‌కు పనిని బట్టి పారితోషికాల పద్ధతిని రద్దు చేసి తక్షణమే కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్నా 15 పీహెచ్‌సీల ఎదుట ధర్నాలు చేపట్టి వైద్యాధికారులకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. ఆశాలు ఎంత పని చేసిన పారితోషికాల పద్ధతి లోనే వస్తున్నాయని అన్నారు. ఏపిలో నాలుగు సంవత్సరాలనుండి రూ10 వేలు ఫిక్స్ వేతనం ఇతర సౌకర్యాలు ఇస్తున్నారని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణలో మాత్రం ఆశాలను శ్రమ దోపిడీ కి గురి చేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్ ఆరు నెలల పిఆర్సి డబ్బులు, కేంద్రం ఇచ్చిన కరోనా ఇన్సెంటివ్ 16 నెలల డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందని తక్షణమే ఆశాలకు అందించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఆశా లను ఏఎన్ఎం పోస్టుల్లో ప్రాధాన్యతనిస్తామని చెప్పి అమలు చేయకపోవడం సమంజసం కాదన్నారు. ఆశాలకు హెల్త్ కార్డులు. ప్రమాదబీమా పిఎఫ్, ఈఎస్ఐ సౌకార్యం కల్పించాలని, తదితర వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తు కార్యక్రమాలకు ఆశాలు సిద్ధమవుతారని అన్నారు. ఆశాలు నీలాదేవి, రమాదేవి, నాగమణి, సరిత, రాజ్యలక్ష్మి, పాప, శ్రవ్య శోభా, ప్రభావతి, రాధా, ఉషా, చంద్రకళ, జ్యోతి, సమత, సంధ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

కోల్‌బెల్ట్ : ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశాల యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆశాల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కుమారి, సరిత మాట్లా డుతూ ఆశా వర్కర్లకు ఇస్తున్న పారితోషికాన్ని రూ.18 వేలకు పెంచి, ఫిక్స్ డ్ వేతనాన్ని నిర్ణయించి వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న క్వాలిటీ యూనిఫామ్‌లను అందించాలని, ఆశాలకు ప్రసూతి సెలవులపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.

మధ్యాహ్న భోజన వంట కార్మికుల వేతనాలు చెల్లించాలి

మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మధ్యాహ్న భోజన పంట కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రామ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంచిన వేతనాలు 15 రోజుల్లో కార్మికుల ఖాతాలలో వేయకుంటే 20 నుండి సమ్మె చేపడతామని అన్నారు. అప్పులు తెచ్చి పిల్లలకు వంటలు వండి పెడుతున్న ఈ ప్రభుత్వం మాత్రం మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించక జాప్యం చేస్తుందని అన్నారు.ఇచ్చిన గడువు లోగా వేతనాలు చెల్లించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ కార్మికులు కమల, కోమల, సుగుణ, లక్ష్మి రామ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మిడ్ డే మీల్స్ కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఫర్వీణ డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా మంగపేట తహసీల్దార్ కార్యాలయం, మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వీరస్వామికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఫర్వీణ మాట్లాడుతూ మిడ్ డే మీల్స్ కార్మికులకు సంవత్సరం క్రితం వేతనాలు పెంచుతూ జీవో నెంబర్ 8 విడుదల చేసిన ప్రభుత్వం నేటి వరకు పెంచిన వేతనాలను అందించలేదన్నారు. ఐదు నెలలుగా వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సెప్టెంబర్ 20 నుండి నిరవధిక సమ్మెలోకి వెళతామని అధికారులకు సమ్మె నోటీసులు అందించినట్లు ఫర్వీణ తెలిపారు. మిడ్ డే మీల్స్ కార్మికులు లక్ష్మి, జయమ్మ, కలమ్మ, సమ్మక్క, పద్మ, కాంతమ్మ, సుధా, స్వరూప, భారతి, నాగలక్ష్మి ,మాణిక్యం , సారవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-గణపురం









మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాచకొండ భాస్కర్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఘన సన్మానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు బోనాల రాజమౌళి, పుప్పాల రామారావు నరహరి వేణువంక నరసయ్యను సన్మానించారు. కోమల, దాసరి చంద్రమౌళి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ మనీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

తాడిచర్ల కళాశాలలో...

మల్హర్‌రావు : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం గురుపూజోత్సవ వేడుకలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యాపకులు అందరూ విద్యార్థులతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు నరేందర్ కరుణాకర్, వెంకట్ రెడ్డి, నరేష్ రమేష్, భరత్, ఉమామహేశ్వరి, సబార్డినేట్ షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో ....

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి, పెద్దతూండ్ల గ్రామంలోని బ్రిలియంట్ , తాడిచెర్లలో వాగ్దేవి ప్రయివేటు పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్లు సుదర్శన్, వాల శశిధర్ రావు, రాగం కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మొగుళ్ళపల్లి : మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నీరటి మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామల రమేష్, ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది భవితారాలను అభివద్ధి చేసేది ఉపాధ్యాయుడేనని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ జ్ఞానం పెంపొదించి లక్ష్యం పట్ల సరైన దిశగా కార్యసాదకులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి : జాక్ ప్రధాన కార్యదర్శి వేణు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా జాక్ ప్రధాన కార్యదర్శి తోకల వేణు అన్నారు. విద్యాశాఖ - సమగ్ర శిక్షాలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండవ రోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ 15సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని, కనీసవేతన స్కేలు అమలు చేసి ఇతర న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశాడు. అప్పటి వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్యాభివద్ధికై మా వంతు కషి చేస్తున్నామని, రోస్టర్,మెరిట్, రూల్‌ఆఫ్రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి ఉన్నామని తెలిపారు. అయినా నేటి వరకు ఉద్యోగ భద్రతకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో గౌరవ అధ్యక్షులు చాంద్‌పాషా, జాక్ నాయకులు సంపత్, చంద్రమౌళి, ఉమాదేవి, ఇందిర, రాజు, కుమార్, తిరుపతి, రమేష్,తదితరులు పాల్గొన్నారు.



ఎంజీఎం హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్‌లో మంగళవారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పాఠశాలలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయులనుచిరుకానుకలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ... నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థుల ఆశయాల సాధనకు తోడ్పాటు అందించాలని కోరారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రాబెల్ మోడల్ పాఠశాలలో....

నవతెలంగాణ-గణపురం



సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఫ్రాబెల్ మోడల్ హైస్కూల్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ విద్యా ర్థులను భవిష్యత్తులో ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పబ్బ శివశంకర్‌గౌడ్ డైరెక్టర్లు యాదగిరి, జగన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం ఓడిపిలవంచ ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సర్పంచ్ కోడి రవికుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ గురుస్థానం ఎంతో ఉన్నతమైనదని, తల్లి దండ్రుల తర్వాత గురువుని గౌరవించడం గొప్ప విషయమన్నారు. శంకరంపల్లి గ్రామంలో సర్పంచ్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచగలిగిన శక్తి ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి రేపటి తరానికి ప్రతినిధి అనే సత్యాన్ని ఉపాధ్యాయులు మరువకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బొనగిరి శ్రీకాంత్, కోటపర్తి శ్రీనివాస్, చిట్యాల బాపు, దావు భగవాన్ రెడ్డి, ఎల్లవేణి రాజేందర్, నరేష్, దేవేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కర్లపల్లి లో డా"సర్వేపల్లి రాధాకష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా స్థానిక ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ వ్యవహరించి సర్వేపల్లి జీవిత చరిత్రను విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయసాగర్, నర్సయ్య, అశోక్, జగపతి, ఆదినారాయణ, గోపిసింగ్, సమ్మయ్య, సత్యనారాయణ, మల్లయ్య, రాములు, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, డిప్యూటీ వార్డెన్ బాలు, ఏఎన్ఎం ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



కాటాపూర్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

ఉత్తమ గురువులకు సత్కారాలు

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోరంట్ల రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు పురస్కరించుకొని గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోరంట్ల రాజేష్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైనది, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి కృషి ఎనలేనిది అని అన్నారు. కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి జాఫర్ అలీ, జీవన్ లాల్, అక్బర్ పాషా, మదన్మోహన్, పద్మజ, సంధ్యారాణి, చంద్రమౌళి, నర్సింహులు, జైపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

6

జయశంకర్
ములుగు - భూపాలపల్లి

బుధవారం | సెప్టెంబర్ 06, 2023 | www.navatelangana.com

అనారోగ్యంతో అంగన్‌వాడీ ఆయా మృతి

నవతెలంగాణ- తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధి బంజార ఎల్లాపూర్ గ్రామంలో చౌలేడు అంగన్‌వాడీ సెంటర్ ఆయా గుండెబోయిన కన్నక్క గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసీ, తుడుం దెబ్బ, గిరిజన సంఘాలు, గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. కన్నక్క ఉన్నట్టుండి అనారోగ్యానికి గురై మృతి చెందడంతో బంజర ఎల్లాపూర్‌తోపాటు పరిసర గ్రామాలు, ఆదివాసీ గుడాల ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు.

యూత్ శిక్షణా కేంద్రం ప్రారంభించాలి : ఎంపీపీ

నవతెలంగాణ- కాటారం



కాటారం మండలం లో నిరుపయోగంగా ఉన్న యూత్ శిక్షణా కేంద్రంను ప్రారంభించాలని ఎంపీపీ పంతకానీ సమ్మయ్య మంగళవారం ఐటిడిఏ అధికారులను కోరారు. నిరుద్యోగ యువతకు సమగ్ర శిక్షణ కల్పించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే నిర్మించిన యూత్ ట్రైనింగ్ సెంటర్ ఎలాంటి శిక్షణ కార్యక్రమాలు లేక నిరుపయోగంగా ఉందని అన్నారు. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని తెలిపారు. యూత్ ట్రైనింగ్ సెంటర్లో నిత్యం వివిధ నైపుణ్య అంశాలపై ట్రైనింగ్ క్యాంపు నిర్వహించేలా చొరవ చూపాలని కోరారు. ఆయనవెంట యూత్ అధ్యక్షులు చీమల సందీప్, జాడి మహేశ్వరి, రాజమౌళి, కొట్టే శ్రీహరి, ప్రభాకర్, జనార్ధన్ తదితరులు ఉన్నారు.



ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అదేశాల మేరకు మండల కేంద్రంలోని ఉపాధ్యాయు లందరిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని నాయకులు అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, జెడ్పిటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర్, వెంకటరమణ,మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి ఇర్షద్, ఉస్మాన్ , సలెహా బేగం, యూత్ కాంగ్రెస్ నాయకులు రాఘవేంద్ర, కడార్ల నాగరాజు, సోహెల్ ,ప్రణయ్, మహమ్మద్, నయిమ్, , రావుఫ్, మహమ్మద్ , తిరుపతి రెడ్డి, ఉబెద్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే డి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహదేవపూర్ బ్రాహ్మణపల్లి బొమ్మపూర్ ఎల్కేశ్వరం బెగులూరు సూరారం, అంబటిపెల్లి, రాపల్లి కోట, ఎనకపల్లి పెద్దంపేట,. ఎడపల్లి, కుదురుపల్లి, కాళ్వేరం, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామశాఖ అధ్యక్షులు, మండల, జిల్లాస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-మల్హర్‌రావు

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని నాచారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని నాచారం, ఆన్‌సాన్ పల్లి, తాడిచెర్ల,పెద్దతూండ్ల, కొయ్యూర్, రుద్రారం గ్రామాల్లోని ఉపాధ్యాయులను మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, యూత్ జిల్లా కార్యదర్శి సవేందర్, మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి,మ సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, సంగ్గెం రమేష్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు

నవతెలంగాణ-కాటారం

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, కుంభం రమేష్ రెడ్డి, చీమల వెంకటస్వామి, కొట్టే శ్రీహరి, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు నాయకుల సన్మానం

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఉపాధ్యాయులను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కో ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లుగౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు, యూత్ ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్, ఉపసర్పంచ్ వేముల మధుకర్ గౌడ్, మహా ముత్తారం గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, సీనియర్ నాయకులు జాడి ఓదెలు, కోడూరి బాపు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కూతురు రమణ నేషనల్ అవార్డుకు ఎంపిక కాగా మంగళవారం మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్. హాల్లో సన్మానించారు అక్టోబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ నాలుగవ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవా రత్న అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మండల కమిటీ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు దూలం కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాములు, శంకర్, విద్యాసాగర్ కోశాధికారి వైనాల వెంకటేశ్వర్లు, భాస్కర్, శివ కర్ర రఘుపతి, శశిధర్, సంతోష్ ధనంజయ అజ్మత్ నగేష్, సాంబశివుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం బ్యాలెట్ నమూనాపై అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో మంగళవారం ఈవీఎం బ్యాలెట్ నమూనాపై తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య ఆదేశాల మేరకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునిత, బీఎల్ఓ సురేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం : ఎస్సై

నవతెలంగాణ-తాడ్వాయి



రాజీ మార్గమే రాజమార్గమని, తాడ్వాయి ఎస్ఐ ఓంకార్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని పోలిస్ స్టేషన్‌లో లోక్అదాలత్ విషయమై ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 9 వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షి దారులు కేసులను రాజీ కుదుర్చుకోవచ్చన్నారు. కక్షిదారులు హాజరై కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు.

హాస్టల్ దినసరి కూలీల సమస్యలు పరిష్కరించాలి

ఐటీడీఏ ముందు గంట పాటు ధర్నా

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, పీఎంహెచ్‌లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట మంగళవారం గంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఎండి దావూద్, రత్నం రాజేందర్ మాట్లాడుతూ,ఔట్ సోర్సింగ్ వర్కర్లకు 10 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, చనిపోయిన వర్కర్ల స్థానంలో పని చేస్తున్న వారి కుటుంబ సభ్యులకు వేతనాలు ఇవ్వాలని, కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డిడి పోచంకు వినతిపత్రం అందజేశారు. కనీసం జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు పెంచకుండా అధికారులు కావాలనే కాలయాపన చేస్తున్నారని తెలిపారు. పెరిగిన జీతాలు ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. డైలీవేజ్ వర్కర్స్ 5 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే ఇవ్వాలని అన్నారు. పిఎమ్‌హెచ్‌లలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్ల ను క్యాటరింగ్ పద్ధతిలో పనిచేయాలనడం సరికాదన్నారు. ఇప్పటికే వీరికి 10 నెలలు వేతనాలు ఇవ్వలేదన్నారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులు పనిచేస్తున్నారని వారికి వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యం కూడా లేదన్నారు. సెప్టెంబర్ 15 లోపు ఐటీడీఏ పరిధి సమస్యలు పరిష్కరించకుంటే మెరుపు సమ్మెకు దిగుతామని అన్నారు. కార్యక్రమంలో బడే సులోచన, జయలక్ష్మి, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, సారిబాబు, సూర్యాతేజ,నారాయణ, సుగుణ, నాగరాణి, సంతోష, సుమలత, సారయ్య, లక్ష్మీనారాయణ, సమ్మయ్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ట్రైకార్ రుణాలు వెంటనే విడుదల చేయాలి

ఎంపీడీఓ కార్యాలయం ఎదుట లబ్ధిదారుల ధర్నా

నవతెలంగాణ-మంగపేట



ట్రైకార్ రుణాలు వెంటనే విడుదల చేయాలని ఆదివాసీ సేన మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఎంపికైన లబ్ధిదారులకు ట్రైకార్ రుణాలను విడుదల చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నారంటూ మంగళవారం మంగపేట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ మండలంలోని 25గ్రామ పంచాయతీల పరిధిలో 2020 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామసభలు ద్వారా ఎన్నికైన మండలంలోని 270 మంది లబ్ధిదారులకు మంజూరైన ట్రైకార్ రుణాల విషయంపై ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బాంలో ఏటూరునాగారం ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందచేసినట్టు తెలిపారు. సుమారు రెండు నెలలు అవుతున్నా ట్రైకార్ రుణాలు విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. రెండు సంవత్సరాల క్రితం గ్రామ సభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేసినా ఇప్పటి వరకు ట్రైకార్ రుణాలు విడుదల చేయలేదన్నారు. రుణాలు మంజూరై గ్రామసభల ద్వారా ఎన్నికైన మంగపేట మండలంలో25గ్రామ పంచాయతీలలోని 274 లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ, మండల నాయకులు ఎడం సమ్మయ్య, తుడుందెబ్బ జిల్లా నాయకులు పొడెం నాగేశ్వరరావు, ఎట్టి సారయ్య, లబ్ధిదారులు పూనెం కృష్ణవేణి, పోలేబోయిన వెంకటమ్మ, తెల్లం యాదమ్మ , తాటి అంజలి, దన్నూర్ కుమారి, వజ్జా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండలంలోని కాళేశ్వరం పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం వైద్యాధికారిణి సుస్మితకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆశ వర్కర్స్ కాళేశ్వరం పీహెచ్‌సి అధ్యక్షురాలు శైలజ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లు 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, ఇప్పటివరకు ప్రభుత్వం అప్పజెప్పిన పనులతో పాటు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో సేవలందిస్తున్నారని అన్నారు. నేటికీ వారికి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఆశా వర్కర్ల డిమాండ్లన్నీ తక్షణమే పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసెకెళ్లాలని అన్నారు. లేదంటే బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేయొద్దని ఇంటి ఇంటి ప్రచారం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం పీహెచ్‌సీ ఆశ వర్కర్లు రాధిక, స్వప్న, యశోద, రుద్ర, మాధవి, శైలజ, మల్లీశ్వరి, ప్రేమలత, దేవేంద్ర, జరీనా, సంధ్య, స్వరూప, శ్రీలత, సుశీల, తిరుపతమ్మ పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీపై అడిషనల్ కలెక్టర్ ఆరా

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఎస్సికాలని,కాపురం గ్రామాల్లో పూర్తిస్థాయిలో నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి ముట్టిందా.. ఇంకా ఎంతమంది నిర్వాసితులకు అందజేయాలనే అంశాలపై భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆరా తీశారు. మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వాసితులు, జెన్కో, రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజలో భాగంగా ప్లాట్ తీసుకొని వారు డబ్బుల కోసం జిల్లా పాలనాధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరితా, జెన్కో అధికారులు పాల్గొన్నారు.

గుండ్ల వాగు వంతెనను పరిశీలించిన సీఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో మంగళవారం భారీ వర్షం కురియడంతో గుండ్ల వాగు దయ్యాలవాగులు పొంగి ప్రవహించాయి. దీంతో గుండ్ల వాగు వంతెన ప్రాంతంలో గతంలో పోసిన మట్టి కాస్త కంగిపోవడంతో పస్రా సీఐ శంకర్, ఎస్ఐ మస్తాన్‌తో కలిసి వంతెన ప్రాంతాన్ని పరిశీలించారు. సిబ్బందితో భారీకేడ్ లను తెప్పించి మట్టి కుంగిన ప్రాంతంలో రక్షణగా ఏర్పాటు చేశారు. వాహనాలు నెమ్మదిగా వెళ్లాలని సైడ్ బార్కెడ్‌లు ఏర్పాటు చేశారు. వర్షం తగ్గినట్లయితే మళ్లీ కొంత మొరం మట్టి పోయించాల్సిన అవసరం ఏర్పడుతుందని అభిప్రాయ పడ్డారు. నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులను చేసేవిధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వాహనదారులు కూడా జాగ్రత్తగా వాహనాలను వంతెన పై నుండి తీసుకువెళ్లాలని అప్రమత్తంగా వాహనాలను నడపాలని సూచించారు.

బారి వర్షంలోనూ... రిలే నిరహార దీక్షలు

నవతెలంగాణ-మహాదేవపూర్

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 7వ రోజు బారీ వర్షంలోనూ కొనసాగాయి. గౌరవ అధ్యక్షులు మంథని రాజేందర్, యూత్ అధ్యక్షుడు దాగం కృష్ణమోహన్, కోశాధికారి మురహరి రాజేందర్, గణేష్‌కుమార్, దడగల వెంకటేష్ విష్ణు, భక్తుల రాజయ్య బంధువుల రామకృష్ణ, దడుగల రాజయ్య, అడ్డూరు శ్రావణ్ కుమార్, దడగల రామకృష్ణ , విజయగిరి రాకేష్ కుమార్, మందిని రాజేందర్, అజయ్ దాగం సాయి పాల్గొన్నారు.



సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి : పాయం సరోజన

నవతెలంగాణ-గోవిందరావుపేట

తమ సమస్యలు పరిష్కరించి, న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్షురాలు పాయం సరోజన డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో, పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలోల ప్రధాన వైద్యాధికారులకు సెకండ్ ఏఎన్ఎంలు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సరోజన మాట్లాడుతూ.. జిల్లాలోని 15 పిహెచ్‌సిలలో వినతి పత్రాలు అందించామన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా సెకండ్ ఏఎన్ఎంల రెగ్యులరేషన్ తదితర డిమాండ్లు నెరవేర్చాలన్నారు. లేదంటే మరోసారి సమ్మెకు సిద్ధమని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు సుజాత, సరోజిని, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా రవీందర్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి రవీందర్ ఎంపికైనట్లు తెలిపారు. బంగ్లా పల్లె ఎంపీ యుపీఎస్ పాఠశాలలో ఎస్జిటి సెకండరీ గ్రేడ్ టీచర్‌గా రవిందర్ విధులు నిర్వహిస్తున్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులను ప్రయోజ కులుగా తీర్చిదిద్దరంలో చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా విద్యాశాఖ ఎంపిక చేసినట్లు తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ ఎంపిక చేసినట్లు తెలిపారు. రవీందర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన సందర్భంగా తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు



రోజు రోజుకు ఆన్లైన్ మోసాలు పెరిగిపోతున్నందున ప్రతి ఒక్కరూ ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. మంగళవారం పోలిస్ హెడ్ క్వాటర్లలో సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో పోలీస్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు సదస్సులు చేపడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో సఫలీకృతం అయ్యిందని తెలిపారు. గడిచిన కొద్ది కాలంలో ములుగు జిల్లా పోలీస్ సైతం సైబర్ నేరాలను అడ్డుకట్ట వేయడంలో పురోగతి సాధించిందని అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడంలో మరింతగా ప్రజలలో చేరువవుతామని అన్నారు. ఎవరైనా ఉచితంగా డబ్బు చెల్లిస్తామని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇస్తామని, ఆన్లైన్‌లో లక్షల రూపాయల బహుమతులు వచ్చాయంటూ ఫోన్ కాల్స్ గానీ, మెసేజెస్ వచ్చినా వాటిని నమ్మకూడదని అన్నారు. ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారితో నేరుగా జరపాలని అన్నారు. ప్రభుత్వ బ్యాంక్ ఆమోదిత ఆన్లైన్ ఆప్‌లను ఉపయోగించాలని, అనుమానిత లింక్ లను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే వెంటనే సమీపంలోని పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930ను సంప్రదించాలని అన్నారు. లేదంటే National Cyber Crime Reporting Portal)https://cyber-crime.gov.in కు వెబ్‌సైట్‌లో ఫిర్యాదుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సదానందం, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ షైక్ అబ్దుల్ రహీమ్, ములుగు ఎస్బిఐ మేనేజర్ జెనార్దన్, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ వినయ్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఆర్ఐ ఎంటీఓ సంతోష్, ఆర్ఐ హోమ్ గార్డ్స్ వెంకటనారాయణ, ఆర్ఎస్ఐ గోపీచంద్, ఆర్ఎస్ఐ రాకేష్, ఆర్ఎస్ఐ ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మంగపేట

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతిని మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కమలాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం బడే నాగజ్యోతిని కలిసి పార్టీ తరఫున టికెట్ వచ్చినందుకు అభినందనలు తెలిపి సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో బడే నాగజ్యోతిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, మంగపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, ఉపాధ్యక్షురాలు పంపాన పార్వతి, నాయకులు గోమాస చందర్‌రావు, పగడాల వెంకటరెడ్డి, తుక్కాని భాగ్యమ్మ, గుగులోతు తిరుపతమ్మ, తుక్కాని లక్ష్మి, పగడాల లలిత, గంగెర్ల వెంకటేశ్వర్లు, బీస్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ సమీపంలో ఇద్దరు మహిళ కూలీలు చెలివేరు సరిత, నేర్పాటి మమత పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్ చిట్యాల సివిల్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాలను, పిడుగుపాటుకు గురి అయిన క్షతగాత్రులను పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరంగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.

బహుజన ఐక్య సంఘం కమిటీలు ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీల ఐక్య వేదిక (బహుజన ఐక్య సంఘం) కమిటీలను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి కొండ రవిందర్ ఆదేశాల మేరకు మంగళవారం ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు బండి రణదీర్ మంగళవారం తెలిపారు. తాడిచెర్ల గ్రామ అధ్యక్షుడుగా వినయ్, ఉపాధ్యక్షుడుగా సందీప్, ప్రధాన కార్యదర్శిగా మదు,సంయుక్త కార్యదర్శిగా రమేష్,యూత్ అధ్యక్షుడుగా రమేష్, ఉపాధ్యక్షుడుగా శ్యాం,ప్రధాన కార్యదర్శిగా మదు, పెద్దతూండ్ల గ్రామ అధ్యక్షుడుగా ప్రసాద్, ఉపాధ్యక్షుడుగా విష్ణు, యూత్ అధ్యక్షుడు రత్నాకర్, ఉపాధ్యక్షుడుగా రజినీకాంత్ ఎన్నికయ్యారు.తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర,మండల కార్యవర్గానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు నారా రవి కుమార్, శ్యాం, సాదిక్ పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రాలు అందజేత

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి పట్టణంలోని మంజూరునగర్‌లో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికలను మంగళవారం గణపురం సర్పంచ్ నారగని దేవేందర్‌గౌడ్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, నాయకులు బోయిని సాంబయ్య ముదిరాజ్, మామిడి నరసింహ స్వామి, రేగురి లక్ష్మారెడ్డి,యుగేందర్,శనిగరపు రాజేందర్, దూడపాక శ్రీను,గడ్డం సురేష్,పోశాల మల్లిక్, గుండాల శంకర్,బొజ్జం ప్రవీణ్, రియాజ్, సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

అంతిమ యాత్రలో పాల్గొన్న జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం

సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి రామకృష్ణ అంతిమయాత్ర మంగళవారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రామకృష్ణ అంతిమయాత్రలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



సీతారామ సేవా సధన్ సహకారంతో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం సీతారామ సేవా సధన్ ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి, డి.తిరుపతి, మెంబర్స్ మనోహర్ రావు,కిషన్‌రావు మంథని సహకారంతో రూ.2లక్షలతో సైన్స్ ల్యాబ్ ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయడానికి మానవ దృక్పథంతో సైన్స్ ల్యాబ్ మెటీరియల్స్ అందజేసిన సీతారామ సేవా సధన్ నిర్వాహకులకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంగపేటలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మంగపేట

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగపేట మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలంలోని కమలాపురం జడ్పీ పాఠశాలలో జరిగిన వేడుకలలో తహసీల్దార్ బైరి వీరాస్వామి పాల్గొని మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్‌తో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు రాయప్ప, వెంకటరమణ, నరసింహ, వెంకటేశ్వర్లు, అనంతరావు, జెరుషారాణి, రజిని, లక్ష్మణ్, హరినాథ్, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో

డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని తిమ్మంపేట ఎంపీపీఎస్ పాఠశాలలో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్కూల్ టీచర్లు, నేతకాని సంఘం నాయకులు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంపీపీఎస్ పాఠశాల చైర్మన్ సునారి మల్లయ్య, నేతకాని సంఘంజిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు, మండల అధ్యక్షులు జాడి సాంబశివరావు, జిల్లా నాయకులు బసారి నాగార్జున, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గం బిక్షపతి, నాయకులు సల్లూరి సత్యనారాయణ, దుర్గం శ్రీను, సల్లూరి సత్యనారాయణ, కొండ గొర్ల శ్రీను, స్కూల్ టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.



ఐటీడీఏ పాలక మండలి నిర్వహణకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - ములుగు

ఐటీడీఏ పాలక మండలి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదివాసీల హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ సాంస్కృతిక రాష్ట్ర కార్యదర్శి బుగ్గ బాబు కోరారు. మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ బడి నాగజ్యోతిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక మండలి సమావేశాలు నిర్వహణ లేకపోవడంతో గిరిజన సంక్షేమం కుంటుబడి పోయిందని అన్నారు. సుదూరం నుంచి తమ సమస్య లు చెప్పు కోవడం కోసం కార్యాలయంకు వస్తున్న ప్రజలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. వారు పెట్టుకున్న అర్జీలను పరిష్కారం చేయక పోవడం బాధాకరం అన్నారు. ఐటీడీఏలో కిందిస్థాయి నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. త్వరతగతిన ఐటీడీఏ పాలక మండలి సమావేశం నిర్వహించి సుధీర్ఘ కాలంగా పనిచేస్తున్న అధికారులను వెంటనే బదిలీ చేయించి చిత్తశుద్ధితో పని చేసే అధికారులను నియమించాలని కోరారు. జెడ్పీ చైర్మన్ నాగజ్యోతి స్పందిస్తూ ఇందుకు చైర్మెన్ సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమావేశం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

పోడు భూముల్లో మొక్కలు నాటడం హేయమైన చర్య: గుమ్మడి సోమయ్య

నవ తెలంగాణ-మంగపేట

నిరుపేద గిరిజన రైతుల పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు హరితహారం కింద మొక్కలు నాటడం హేయమైన చర్య అని కాంగ్రెస్ ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎస్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు చాద మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎస్టీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఓ పక్క ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇస్తున్నాము అని చెబుతూనే ఫారెస్ట్ అధికారులతో దాడులు చేయిస్తుందని అన్నారు. మండలంలోని కోమటిపల్లి గ్రామ పంచాయతీ పరిధి శ్రీ రాంనగర్‌లో ఆదివాసీ గిరిజన మరియు గిరిజనేతర రైతులు పోడు చేసుకున్న భూముల్లో మంగళవారం మండల ఫారెస్ట్ అధికారులు హరితహారం కింద మొక్కలు నాటడం సబబు కాదన్నారు. ఓ పక్క ప్రభుత్వం పోడు భూముల పట్టాల కోసం దరఖాస్తులు పెట్టుకొమ్మని చెబుతూనే మరో ప్రక్క ఫారెస్ట్ అధికారులతో పోడు రైతులపై దాడులు చేయిస్తూ మొక్కలు నాటించడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రం లో మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉన్న ఇంటి స్థలాలను కూడా లాకుంటుందని, అడవి బిడ్డలను అడవి నుండి ఎండిన కర్ర పుల్లను కూడా తెచ్చుకోని పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ఇలాంటి అన్యాయాలు జరగకుండా ఉండాలంటే బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు.

వర్తక సంఘం ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట

అనారోగ్యం తో మరణించిన టైలర్ డోలి సమ్మయ్య కుటుంబానికి కమలాపురం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు వేమా సురేష్ , ప్రధాన కార్యదర్శి జగదాభి సాంబయ్య రూ.23000 ఆర్థిక సాయం మంగళవారం అందించారు గ్రామంలోని వర్తకులందరు స్పందించి సహాయం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు.

పాము కాటుకు మహిళ మృతి

నవతెలంగాణ-ఏటూర్ నాగారం ఐటిడిఏ

పాము కాటుకు గురై మహిళ బిర్ల నాగమణి(40) మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ ప్రాంతంలో మంగళవారం చోటుచేసుకుంది. కాగా ఇసుక రాంపుల వద్ద ట్రాక్టర్లలో ఇసుక నింపి వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని మృతురాలు పోషించుకునేది. మంగళవారం ఇసుక పని లేకపోవడంతో బోడ కాకర కాయల కోసమని అడవికి వెళ్లిమ కాయలు కోస్తుండగా పాము కాటు వేసింది. తోటి మహిళలు ఆమెను మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితి విషమించడంతో ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా పరిస్థితి విషమంగా మారగా మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు రిఫర్ చేశారు. ఆమెను తరలిస్తుండగా మార్గమధ్యంలోనే నాగమణి మృతి చెందింది. మృతురాలికి భర్త మల్లయ్య తో పార్టీ ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అవసరమైన మేర అదనపు కార్మికులను ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలని సంబందిత కాంట్రాక్టర్లకు కలెక్టర్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా జరుగుతున్న కలెక్టర్ సముదాయ భవన నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడుతూ సుందరికర్ణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని కలెక్టర్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల పై ప్రతి రోజు రివ్యూ నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను



ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం మెడికల్ కళాశా లను సందర్శించి కొత్తగా అడ్మిషన్లు తీసుకునే మెడికల్ విద్యార్థుల తో మాట్లాడారు. వరంగల్ నుండి సుదీక్ష అనే మెడికల్ విద్యార్థినికి అడ్మిషన్ పత్రం అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు దేవ్ డే, మెడికల్ కాలేజ్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత

224320 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులోని లో లక్ష్మి(మేడిగడ్డ) బ్యారేజీ గేట్లను అధికారులు ఎత్తారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద నీరు రావడంతో జలకళ సంతరించుకుంది. బ్యారేజీలో 85 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తి గేట్లను ఎత్తి 224320 క్యూసెకుల నీటిని వదులుతున్నారు. బ్యారెజికి ఎగువ నుంచి 224320 క్యూసెక్కుల వరద వస్తుంది.



ప్రస్తుతం 100 మీటర్ల గాను 91.90 మీటర్ల నీటి నిల్వ ఉంది.అటు అన్నారం (సరస్వతీ) బ్యారేజీ వద్ద 48 గేట్లు ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు. అన్నారం బ్యారేజీ ఇన్ ఫ్లో 137572 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 150322 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. బ్యారేజీ పూర్తి సామర్థ్యం10.87 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి మట్టం 5.681 టీఎంసీలుగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కుడుస్తున్న వర్షాలకు గోదావరి కి వరద ప్రవాహం పెరుగుతుంది. దిగువన ఉన్న గోదావరి తీర ప్రాంత ప్రజలను, చేపల వేటగాళ్లను వెళ్లవద్దని అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. ప్రజలకు ఎటువ్వంటి ప్రమాదం జరగకుండా చూడాలని ఇప్పటికే సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జాగ్రత్తగా అనుక్షణం పరిస్థితిని సమీక్షించడానికి అధికారులు అందుబాటులో ఉన్నారు.

విద్యార్థుల తలరాత మార్చేది ఉపాధ్యాయులే

నవతెలంగాణ - ములుగు

విద్యార్థుల తలరాత మార్చేది ఉపాధ్యాయులే, విద్యార్థులకు విద్యా బోధనతో పాటు వ్యక్తిత్వ నిర్మాణంపై శ్రద్ధ వహించాలని జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించు కొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి లతో కలిసి పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులను సైతం అద్భుతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు అనేకమంది ఉన్నారని అన్నారు. నేను కూడా ఉపాధ్యాయ వృత్తి నుండే ఈ హెూదాకు వచ్చానని తెలిపారు. విద్యార్థుల ప్రగతి కోసం కృషిచేసిన ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం సంతోషకరమని అన్నారు. విద్యార్థుల విద్యాసామర్థ్యం తో పాటు వ్యక్తిత్వ వికాసంపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. నూతన విధానంలో విద్యాబోధన ఉండాలని తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా



ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరిగి మంచి ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ మరిన్ని మెరుగైన ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎంపీపీ శ్రీదేవి మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో అత్యంత గౌరవం లభిస్తుందని, నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ పాణీని మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న లోపాలను గుర్తించి వాటిని సవరించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 39మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ, ఎంఈఓ తాడ్వాయి సాంబయ్య, సెక్రటరీ విజయమ్మ సీఓలు రాజు, సుదర్శన్ రెడ్డి, రమాదేవి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ గురువులకు సన్మానం

నవతెలంగాణ- తాడ్వాయి

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఏటూర్ నాగారం ఐటీడీఏలో గురువులను ఘనంగా సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లకావత్ పద్మ, డ్రాయింగ్ టీచర్ కొత్త రవీందర్, కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ సి హెచ్ జ్యోతిని ఏటూర్ నాగారం ఐటిడిఏ పిఓ అంకిత్ అవార్డులు అందజేసి సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు లకావత్ పద్మ డ్రాయింగ్ టీచర్ రవి, ఇంగ్లీష్ లెక్చరర్ జ్యోతికి వివిధ ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రశంసించారు. వారి సేవలు ఏజెన్సీలు ఇంకా ఎంతో ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిడి పోచం, జిసిడిఓ సుగుణ, డిప్యూటీడీవో సారయ్య తదితరులు పాల్గొన్నారు.

దొరికిన ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి : ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

నిరుద్యోగులు దొరికిన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ పిఓ అంకిత్ తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కాటారం యూత్ ట్రెనింగ్ సెంటర్లో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. సందర్భంగా ఆయా మండలాల నుండి 156 మంది నిరుద్యోగ యువత యువకులు జాబ్ మేళాకు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో 9 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొనీ అర్హత అనుభవం ఉన్న 126 మంది నిరుద్యోగులకు ఆయా ఉద్యోగాల్లో అర్హులుగా భావించారు. ఎంపికైన వారికి రూపాయలు రూ15,000 నుండి 35 వేల వరకు జీతభత్యాలు ఉంటాయని కంపెనీల యాజమాన్యం తెలిపింది. కాగా ఐటిడిఏపిఓ అంకిత్ ఈ కార్యక్రమానికి హాజరై ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఎంపికైన అభ్యర్థులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేయాలని సంస్థలకు పేరు ప్రతిష్టలు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ వసంతరావు ,జేడియం కొండలరావు, డిపిఎం సతీష్, సుధాకర్ లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్, జిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

తాడ్వాయి కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్

నవతెలంగాణ- తాడ్వాయి

విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తాడ్వాయి కెనరా బ్యాంక్ మేనేజర్ లకావత్ సునీల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని ఎస్టీ విద్యార్థినిలకు, అననీయ, ప్రణీత, మధుప్రియ, శాలిని, మీరాజాస్మిని, మమతాశ్రీ అనే మెరిట్ బాలికలకు ఆరుగురు విద్యార్థులకు కెనరా బ్యాంకు విద్యా జ్యోతి పథకం ద్వారా మంగళవారం 22,500 విలువగల స్కాలర్షిప్ బ్యాంకు మేనేజర్ లక్కావత్ సునీల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రూప్ సింగ్, ఎస్జీటీ ఈసం బుచ్చయ్య, జోహార్, పాపారావు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బృందం పరిశీలన

నవతెలంగాణ -మహాముత్తారం

మండలం లోని కనుకునూర్ గ్రామంలో హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ ను జాతీయ నాణ్యత ప్రమాణాల బృదం సభ్యులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ పార్థివిషా మంగళవారం పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహాముత్తారం డాక్టర్ సందీప్, డిస్ట్రిక్ట్ క్వాలిటీ మేనేజర్ డాక్టర్ భానుకుమార్, జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి ఉమాదేవి , డీపీఓ చిరంజీవి, డిస్ట్రిక్ట్ ఏపీడలమిస్ట్ భాష్య నాయక్, డాక్టర్ మమత, ఏఎన్ఎంలు సూర్యకల, భూలక్ష్మి, స్టాఫ్‌నర్స్, ఆశ వర్కర్లు, తధితరులు పాల్గొన్నారు .

బొమ్మపుర్ క్రాస్ వద్ద వాహన తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

బొమ్మపుర్ క్రాస్ వద్ద ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి, అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు.

ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్

మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవాన్ని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్‌లతో కలిసి కలెక్టర్ ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నవసమాజ నిర్మాతలని, వెనుకబడిన ప్రాంతాలలో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున నిరక్షరాస్యతను పారద్రోలేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల అపారమైన గౌరవం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు బోధనలో ఒక ఆశయం లక్ష్యంతో కూడిన శక్తిని విద్యార్థికి అందించగలిగినప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను అతిథులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, డీఈవో రామారావు, శ్రీరాములు బుచ్చయ్య, సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ప్రాథమిక పాఠశాల వెంకటాపురంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ లింగన్న గౌడ్ నేతృత్వంలో శాలువా, పూలమాలలతో ఉపాధ్యాయులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం లింగన్న గౌడ్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బానోత్ కవిత, వైస్ చైర్మన్ గద్దోజు శ్రీనివాసాచారి, గ్రామ కార్యదర్శి చింతల సుమన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవంగర : సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దక్పథాన్ని అలవర్చుకోవాలని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి గంగారపు స్రవంతి, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు సోమారపు ఐలయ్య అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు, రామచంద్రు తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిక్కాల సతీష్ తన స్వంత ఖర్చులతో కేజీబీవీ పాఠశాలకు రూ. 7 వేలు విలువచేసే ఫర్నీచర్ బహూకరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయుడు సతీష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం శేఖర్, కోట వెంకటేశ్వర్లు, కేజీబీవీ ఉపాధ్యాయినీలు కళ్యాణి, సంధ్య, శైలజ, మమత, శ్రీలత, సరిత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు భావి సమాజ నిర్దేశకులని జెడ్పీ ఉన్నత పాఠశాల అవుతాపురం ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు బిక్షపతి అన్నారు. మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్షీరసాగర్ రవికుమార్, రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను, రత్నం, సంతోష్ కుమార్, శ్రీనివాస్, సునీత రాణి, సునిత, గోవర్ధన్, సురేష్, రామతార తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు, సన్మానం

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధనలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను మండలానికి చెందిన కొరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శివరాత్రి అంజయ్య, ఝాన్సీ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. మంగళవారం వీరిని మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే శంకర్ నాయక్, డీఈవో రామారావు ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉపాధ్యాయులను మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డుతో తమ బాధ్యత మరింత పెరిగిందని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

నర్సింహులపేట : మండలంలోని ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులు మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు బోధించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌గా రాహుల్, వైస్ ప్రిన్సిపాల్‌గా బండ్లపల్లి శ్రీజ, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మల్లేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు బోడ యాకుబ్, యాకయ్య, రామారావు, కృష్ణ జ్యోతి, విగ్నేశ్వర రావు, లక్ష్మీ ప్రసన్న, నాగరాణి పాల్గొన్నారు.

తొర్రూరు : సమాజ పురోగతిలో గురువుల పాత్ర కీలకమని మైనార్టీ గురుకులాల ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ తనుగుల అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.వనజ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ శ్రీవిద్య ఆలూరి, మాజీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు రేణుక, రజిని, జ్యోతి, జీనత్, మాధవి, సునీత, రూప, కరుణ, మేరీ, సౌమ్య, రుబీనా, ఫాతిమా, ఉమా, స్వప్న, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక బాలికల పాఠశాల ఉపాధ్యాయుడు గుంటుక యాకయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార మహోత్సవంలో తొర్రూరు ఉపాధ్యాయుడు గుంటుక యాకయ్య జిల్లా కలెక్టర్ శశాంక, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, డీఈవో రామారావుల సమక్షంలో పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానని యాకయ్య తెలిపారు.

సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయ సాధనకు ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థులు కృషి చేయాలని వాసవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ అన్నారు. మంగళవారం సర్వేపల్లి జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో వాసవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు చల్వాది సత్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిస్తున్న 30 మందికి పైగా ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు, గోశాల అధ్యక్షులు పెరుమాళ్ల చక్రపాణి, ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు ఎం.రవి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిహెచ్.స్వామి, స్టాఫ్ సెక్రటరీ సోమయ్య, వినోద్ రెడ్డి, కే.రాజీ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి మరిపెడ మోడల్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు నాగ మోహనరావు యెలిశాల ఎంపికయ్యారు. మంగళవారం మహ బూబాబాద్ ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె శశాంక చేతుల మీదుగా పురస్కారాన్ని అవార్డును అందుకున్నారు. మోహన్‌రావు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మోడల్ స్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరి సేవలను కొనియాడుతూ పాఠశాల ప్రిన్సిపాల్ ఎలియాట్ ప్రేమ్ కుమార్ ఉపాధ్యాయులు అభినందించారు.

తొర్రూర్ రూరల్ : విద్యార్థుల పురోగతిలో గురువుల పాత్ర కీలకమని గణేష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎద్దు మహేష్ అన్నారు. మంగళవారం చర్లపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ నాయకులు జంగిడి కుమార్, గజ్జి యాకేశ్, ఎద్దు భాను, చందర్, ఎద్దు శ్రీను, కట్కూరి అశోక్, పెద్దబోయిన సాయి కుమార్, మంచె మధు, యకన్న తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముగ్గురు ఉపాధ్యాయులకు మంగళవారం జిల్లాస్థాయి అవార్డు దక్కింది. అవార్డు పొందిన వారిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (నర్సింహులపేట)కు జనిత, జెడ్పిఎస్ఎస్ పెద్దనాగారం ఝాన్సీ, పిఎస్ రూపుల తండా, రజిత (ఎస్జీటి)కు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనందున పిఆర్టియు మండల అధ్యక్షుడు ఎర్రపూర్ల చందర్, ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పిఆర్టియు మండల నాయకులు సీనయ్య, శేఖర్ కరుణాకర్, రామచందర్, లచ్చు, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ రాజ్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రేణుకాదేవి, కొలిపాక శ్రీనివాస్, రఘుపతి, పుష్పలీల, సోని, సతీష్ కుమార్, నాగుల మీరా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గార్ల : విద్యార్థులకు మొదటి గురువు వారి తల్లిదండ్రులు అని, ఆ తరువాత వారి భవిష్యత్తును తరగతి గదులలో తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేని దని హెచ్ఎంలు వి.పుష్పకుమారి, డి.కోటేశ్వరి, ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో సర్వేపల్లి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని నిర్మల హైస్కూల్, సమతా, విశ్వశాంతి పాఠశాలలో విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రభుత్వ కళాశాలలో వేడుకలు...

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్వేపల్లి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్ రావు, ఆనంద్ కుమార్, వి.రవీందర్, జోగ్య, సోమన్న, శ్రీనివాస్, రఘుబాబు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుగులోతు బాలు నాయక్, సంఘ శ్రీనివాస్, పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు యుగేందర్ రెడ్డి, రాకేష్ కుమార్, డిటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాజు, కుమారస్వామి యుటిఎఫ్ జంపయ్యలు వివిధ ఉపాధ్యాయ సంఘాల సహకారంతో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని 13 మంది ఉత్తమ ఉపాధ్యాయలను శాలువాతో ఘనంగా సత్కరించారు. వీరికి ఎంపీడీవో శేషాద్రి ఎంఈఓ గుగులోతు రాము, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపిటిసి వేన్నాకుల వాణి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

గూడూరు : గూడూరు మండలంలోని ఆయా పాఠశాలల్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా పూలదండలు, శాలువాలతో సత్కరించారు. మండలంలోని జెడ్పిపిఎస్ అయోధ్య పురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ఐటీడీఏ నుండి బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కే.రవీందర్ రెడ్డి, బాలుర ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కే.పాపయ్యలకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కలెక్టర్ శశాంక చేతుల మీదుగా అందుకున్నారు. ఐటీడీఏ నుండి సీతానగరం ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగునాయక్, గూడూరు మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఉపాధ్యాయులు గట్టి శీను, మేడ వెంకన్న, శ్రీరాములు, పిఓ అంకిత్ చేతుల మీదుగా జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ తరపున ఐలబోయిన వీరయ్య, యశోద, దారం స్వామి దారం శీనులను డిడి ఎర్రయ్య, ఏసీఎంఓ ఈరులాల్ సత్కరించారు.



జర్నలిస్ట్ లంకేష్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

నవతెలంగాణ-తొర్రూరు

తన జీవితమంతా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే అక్షరం అనే ఆయుధంతో పోరాడిన వీర వనిత జర్నలిస్ట్ గౌరీ లంకేష్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క జర్నలిస్ట్ కృషి చేయాలని యునైటెడ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం అత్యంత ఉన్నత స్థాయి జర్నలిస్ట్ గౌరీ లంకేష్ 6వ వర్ధంతి సందర్భంగా స్థానిక డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద గౌరీ లంకేష్ చిత్రపటానికి తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు, మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వేల్పుల మహేష్‌తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు అంకం సురేష్, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, ఎండీ అమీర్, వెల్తూరి పూర్ణచందర్, దుర్గోజు వీరాంజనేయులు, పెద్దబోయిన దిలీప్, బిజ్జాల ఉపేందర్, బాజాల బిక్షపతి, బూరుగు శ్రీకాంత్, పున్నం సారయ్య, వేర్పుల మహేందర్, మహంకాళి శ్రీనివాస్, గంగారపు మధు, పి.శేఖర్, కే.రమేష్, కిషన్‌చారి పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వీడ్కోలు

నవతెలంగాణ-నర్సింహులపేట

నర్సింహులపేట ఎంపీడీవోగా పని చేసి, బదిలీపై బయ్యారం మండలంకు వెళ్లిన సత్యనారాయణ రెడ్డికి అధికారులు, ప్రజాప్రతినిధులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. మంగళవారం స్థానిక రైతు వేదిక కార్యాలయంలో ఆయనను ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాటోతు దేవేందర్, సర్పంచ్ రజిత రామ్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు శంకర్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు రవి నాయక్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, మాజీ తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదగిరి రెడ్డి, దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ బాబు, తాహసిల్దార్ వివేక్, ఎస్సై సతీష్, ఎంపీఓ సోమ్లాల్, ఏఈ వెంకటేశ్వర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ సౌమ్య, పంచాయతీ కార్యదర్శులు సాత్విక్, వినోద్, ఉపేందర్ రెడ్డి, శోభ, మౌనిక, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యస్థితిపై పరిశీలన

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలో మంగళవారం పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోంది. ప్రతీఏటా పోషణ్ అభియాన్ పేరిట మాసోత్సవాలు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు కార్యక్రమం కొనసాగిస్తోంది. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తారు. వివిధ శాఖల సమన్వయంతో పోషకాహారంపై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం, గర్భిణుల నమోదుతోపాటు పరీక్షలు, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది లలిత, ఆయా దోమల లలిత, కొమ్ము లావణ్య, సుమలత, సునీత, అఖిల, అనూష తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : రమేష్

నవతెలంగాణ-గూడూరు

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షులు నవత రమేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా వచ్చిన రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ అధ్యక్షులకు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఓబిసి, ఎస్టి, ఎస్సీ, మైనారిటీ, ఎన్ఎస్‌యుఐ, సేవాదళ్, రాహుల్ యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని సోమవారం జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు పార్టీ తరఫున తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, గూడూరు వార్డు సభ్యుడు యాదగిరి, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి...

పాలాభిషేకం

నవతెలంగాణ-నర్సింహులపేట

వీవోఏల జీతం పెంపును హర్షిస్తూ, సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ మండల సమైక్య కార్యాలయంలో జీతాలు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆ సంఘం అధ్యక్షుడు వీరయ్య మాట్లాడుతూ సీఎం మరోసారి గొప్ప మనసును చాటుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంగం మండల అధ్యక్షుడు ధర్మారపు వీరయ్య, ఉపాధ్యక్షుడు మెరుగు స్వప్న, కార్యదర్శి దొంతు శోభ, కోశాధికారి దాసరోజు సునీత, సహాయ కార్యదర్శి కొత్త వెంకటరాములు, పుప్పాల ఉమాదేవి, దొంతు రాణి, కొండ సుశీల, శాంత కుమారి, సుంకు శరేఖ పాల్గొన్నారు.

గురువుకు మంత్రి ఎర్రబెల్లి పాదాభివందనం



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తను బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువు బొంపల్లి రంగారావు వద్దకు మంగళవారం రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్వయంగా వెళ్లి పాదాభివందనం చేసి గురువు నుండి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మంత్రి గురువుకు శాలువాకప్పి సత్కరించారు. ఆయన వెంట ఎంపిటిసి మాడుగుల రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్ తదితరులు ఉన్నారు.

సెయింట్ థెరిస్సాలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా హైస్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, చిన్నారులు కృష్ణుడు, గోపికమ్మ వేషధారణలతో కృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా చేపట్టారు. ఆధ్యాత్మిక చింతనను ప్రస్తుతం ఆధునిక ప్రపంచం మర్చిపోతున్న తరుణంలో సాంస్కృతికంగా, సాంప్రదాయాలను విద్యార్థులకు అందిపుచ్చుకునేలా పాఠశాలలో తీర్చిదిద్దే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ చల్లా యాకూబ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ చల్లాయాకూబ్‌రెడ్డి, యాజమాన్యం చల్లామమతరెడ్డి,ఉపాధ్యాయ బృందం ఎం.దేవేందర్, రమేష్, శ్రీనివాస్, పిఈటి రఘు, యు.శ్రీకాంత్, లావణ్య ,రమ్యఅనిత పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు







నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని వారిని గౌరవించుకోవడం ఆనందంగా ఉందని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పటి సులోచన సారయ్య అన్నారు. మంగళవారం 14వ డివిజన్ పరిధిలోని సుందరయ్య నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ తరపున ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాన్ని సుందరయ్య నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్ రెడ్డి, విద్య కమిటీ చైర్మన్ కొంగర సుదర్శన్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్ నగర్ లో...

14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పాఠశాల అభివద్ధి కమిటీ చైర్మన్ కేతరి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజశేఖర్ విద్యార్థులు, స్థానిక నాయకులతో కలిసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మచ్చర్ల స్టాలిన్, కేతిరి సమ్మక్క, సుభాష్, హైమావతి, వీణమాల, మీనయ్య, పద్మ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : సమ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం అని ఎంపీపీ కమల,స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్ రావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రం లో మంగళవారం జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో డా. సర్వేపల్లి రాధా కష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, హెచ్‌ఎంలు జలీల్, చంద్రమౌళి తదితరులు పాల్గొ న్నారు.అలాగే దౌలత్ నగర్ పాఠశాలలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, చౌటపల్లి జెడ్పీ పాఠశాలలో పిఎసిఎస్ డైరెక్టర్ గోపాల్ రావు తదితరులు నోడల్ అధికారి లింగారెడ్డి, ఉపాధ్యాయులను సన్మానించారు. గోపనపల్లి హెచ్‌ఎం లింగమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా ఎంపిటిసి సూర రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అలాగే మండలం లోని బూరుగు మల్ల పాఠశాల లో సర్పంచ్ ఏడుదొడ్ల ఇందిర జితేందర్ రెడ్డి ఆధ్వర్యం లో గురువులను ఘనంగా సన్మానించారు.

దుగ్గొండి : మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగామారి వారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఒకరోజు ఉపాధ్యాయునిగా పని చేసినందుకు గౌరవంగా ఉందంటూ విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉంటుందని చాటిచెప్పిన ఆచార్యులు సర్వేపల్లి

రాధాకష్ణన్ అని ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంతున్నామని తెలియజేశారు.దేశానికి ఉపాధ్యాయులే ముఖ్యులని అలాగే విద్యార్థులు పట్టుదలతో చదవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బుచ్చన్న, ప్రిన్సిపాల్ శశిధర చారి, సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గీసుగొండ : సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకొని 16 వ డివిజన్ ధర్మారంలోని ఎస్ఎస్ డిగ్రీ కాలేజీ లో ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి కేయూ దూర విద్యా కేంద్రం కోఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణయ్, మౌనిక, రాణి, అనిల్ పాల్గొన్నారు.

పరకాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

డెస్క్ : పరకాల పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాల నందు మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించారు. అనంతరం బిట్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఆయా రంగాలలో ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుల శ్రమ ఎనలేనిది అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మెయిన్ బ్రాంచ్ ప్రిన్సిపల్ ఆర్ పి సార్ పరకాల బిట్స్ ప్రిన్సిపల్ జోసెఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాలలో....

ఎన్‌జీవోస్ కాలనీలో : హనుమకొండ పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రిటైర్డ్ అయిన సీనియర్ మోస్ట్ ప్రిన్సిపల్ ఆచార్యులైన డాక్టర్ నరసింహారెడ్డి నీ ముఖ్య అతిథిగా ఆహ్వానించి టీచర్స్ డే సందర్భంగా సన్మానించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపారు.. మొదట కళాశాలలో ఉన్న సర్వేపల్లి రాధాకష్ణన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అతిథిగా విచ్చేసిన డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్యలో అధ్యాపకులు అనుసరించవలసినటువంటి మార్గదర్శకముల గురించి వివరించాడు. కళాశాలలో జరిగిన ఎన్సిసి కార్యక్రమంలో సీనియర్ అవంతికి సీనియర్ అండర్‌ఆఫీసర్ ర్యాంకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. రామకష్ణారెడ్డి అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.పార్వతి,కళాశాలఅధ్యాపక బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

ఐనవోలు : ఉడుత గూడెం పాఠశాలలో గురుపూజోత్సవము సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గట్టుమల్లు ఫౌండేషన్ అధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బరిగెల ఆరోగ్యం, ఎస్ఎంసి చైర్మన్ తాటికాయల శ్రీనివాస్, వార్డు మెంబర్ యాదగిరి, తల్లిదండ్రులు, బరిగెల రమేష్, గడ్డం సారయ్య, తాటికాయల అనిత, ఆకులపెల్లి రవి తదితరులు పాల్గొని ఉడుత గూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, లింగమారి గూడెం పాఠశాల ఉపాధ్యాయులు జె. చంద్రమోహన్, అంగన్వాడి టీచర్ కొండ్రెడ్డి ప్రణీత ,ఆయా బరిగెల రాధిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నడికుడ : మండలంలోని నార్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న నిగ్గుల శ్రీదేవికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జీవిత సాఫల్య పురస్కారం 2023 అందుకున్నారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి ఆన్లైన్లో ఈ అవార్డును పంపించారు. ప్రస్తుతం నీగ్గుల శ్రీదేవి చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో వర్క్ అడ్జస్ట్మెంట్ పై పనిచేస్తున్నారు. ఈ అవార్డును చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ చేతుల మీదుగా ఉపాధ్యాయ దినోత్సవం రోజు అందుకున్నారు. ఈ సందర్భంగా నిగ్గుల శ్రీదేవి మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని, గర్వంగా ఉందని, మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఈ అవార్డ్ అందజేసిన మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి కి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భముగా ఎంఈవో రమాదేవి, నార్లపూర్, చర్లపల్లి పీఎస్‌ల హెచ్‌ఎంలు అశోక్, అచ్చసుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, బాబు రావు, పరశువేణి జ్యోతి, ఐఆర్పి రమేష్, అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మి, పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు గౌరిశెట్టి శ్రీధర్, జిల్లా శాఖ అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ నందికొండ సుగుణ, ఎస్ఎంసి చైర్మన్ అమ్మ హారిక అభినందించారు.

ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గనిర్దేశకులు : ఎంపీపీ

శాయంపేట : ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గనిర్దేశకులని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ జయంతిని పురస్కరించుకొని పిఆర్‌టియు ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం మండల అధ్యక్షులు రాజాయుగంధర్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల చేతిలో ఉందన్నారు. రిటైర్డ్ ఎంఈఓ పున్నం యాదవ రెడ్డి అందించిన శాలువాలు, మెమొంటోలతో 13 మంది ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఎంఈఓ రమాదేవి, ప్రధాన కార్యదర్శి రాథోడ్ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, గురుకుల పాఠశాలల్లో, ప్రైవేటు పాఠశాలలల్లో మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులు తమకు విద్యార్థులు చెప్పిన ఉపాధ్యాయులను పూలమాలలతో సత్కరించారు. విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచేది ఉపాధ్యాయులేనని సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకష్ణ జయంతిని పురస్కరించుకొనిఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన హెచ్‌ఎం లక్ష్మణ్ ను మంగళవారం సర్పంచ్ ప్రసాద్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యా, పూల్ సింగ్, మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

హనుమకొండ చౌరస్తా : అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో



నియోజకవర్గ పరిధిలోని 1980మంది ఉపాధ్యాయులకు సత్కారంగురుపుజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే అరూరి తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు జీవితాన్నిస్తారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు.గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే అరూరి రమేష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గారు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో గురువులపాత్ర ఉన్నతమైనదని గురు వులపై ప్రతి విద్యార్థి అంకితభావంతో ఉండాలని సూచించారు. చదువు చెప్పే వారు మాత్రమే గురువులు కాదని, సన్మార్గంలో నడిపించే ప్రతిఒక్కరూ గురువులేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నతస్థాయిలో రాణించడానికి తల్లిదండ్రుల కషి ఎంత ఉంటుందో గురువుల కృషి కూడా అంతే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనబడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్ స్థానిక 55వ డివిజన్ కార్పొరేటర్, జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు ఆటికంరవీందర్ గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత రమేష్ గౌడ్, విక్టరీ బాబు, సాయి, గోవర్ధన్, డివిజన్ నాయకులు,ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యూ లయోల హైస్కూల్‌లో...

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం న్యూ లయోలా హై స్కూల్ కుమార్ పల్లి హనంకొండ లో ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ హరి గారు కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ కలిసి సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు ఈ దేశ ఉపరాష్ట్రపతిగా వివిధ యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్గా చేసినటువంటి సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజుని గురుపూజోత్సవంగా జరుపుకుంటామని పిల్లలకు వివరించడం జరిగింది అందరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ పదో తరగతి విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వాజిద్, చంద్రశేఖర్, సౌజన్య, నాగలక్ష్మి, మాధవి, అమ్రీన్, గౌసియా, ప్రసన్న, శిరీష, స్వప్న, స్వప్నరాణి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

కేయూలో కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేయాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డిలి డిమాండ్ చేశారు మంగళవారం నాడు కేయూ పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రమేశ్,రాజేష్ రెడ్డి , ఆర్ది ప్రసాద్, జరుపుల చందులాల్, మధుకర్‌రావు, డాక్టర్ వీణ,తూర్పాటి వెంకటేష్, డాక్టర్ నాగయ్య, మంజుల, సత్యజుల, వాణిశ్రీ ,డాక్టర్ కల్పన, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సంగీత్ కుమార్, డాక్టర్ బ్లెస్సి ప్రియాంక, డాక్టర్ ఉషాకిరణ్, శశిధర్, డాక్టర్ భాగ్య, డాక్టర్ , కిషన్ దయాకర్,డాక్టర్ శ్రీదేవి, భాగ్యలక్ష్మి రేఖ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-శాయంపేట

గర్భిణీలు, తల్లులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుండడమే కాక ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు సునీతరెడ్డి, మంజుల అన్నారు. మండలంలోని పెద్దకోడపాక, ప్రగతిసింగారం, సూరంపేట అంగన్వాడి కేంద్రాలో మంగళవారం జాతీయ పోషణ మాసం పురస్కరించుకొని పౌష్టికాహారం, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పోతు సుమలత రమణారెడ్డి, బోల్లెద్దు రజిత రఘుపతి రెడ్డి, అంగన్వాడి టీచర్ శ్రీలత, ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ఎంజేపీ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహాత్మా జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల డిగ్రీ కళాశాలల్లో రెండు బాలుర, నాలుగు బాలికల డిగ్రీ కళాశాలలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశం పొందుటకు అర్హత గల విద్యార్థులు నేరుగా దరఖాస్తులను స్వీకరించనున్నట్లునాయన తెలిపారు. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆయా కళాశాలల్లో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ బాలికల డిగ్రీ గురుకుల కళాశాలలో బికాం (కంప్యూటర్), బికాం (ఎంపీసీఎస్), బిఎస్సీ (బిజడ్‌సీ), బికాం(బిఏ), బీఎస్సీ (ఎంఈసీఎస్), బీఏ (ఈపీఎస్) కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే పాలకుర్తి బాలుర డిగ్రీ గురుకుల కళాశాలలో బికాం (కంప్యూటర్), బిఎస్సీ (ఎంపీసీఎస్), బికాం (బీఏ), బీఎస్సీ (ఎంఈసీఎస్), బీఏ (ఈపీఎస్) కోర్సులలో, ములుగు బాలికల డిగ్రీ గురుకుల కళాశాలలో బీఏ(ఈపీహెచ్), బీకాం(సీఏ), బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (బీజడ్‌సీ) కోర్సులలో, భూపాలపల్లి బాలుర డిగ్రీ గురుకుల కళాశాలలో బీఏ (ఈపీహెచ్), బీకాం (సీఏ), బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (బీజడ్‌సీ) కోర్సులలో, మహబూబాబాద్ బాలికల డిగ్రీ గురుకుల కళాశాలలో బీఏ (ఈపీహెచ్), బీకాం (సీఏ), బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (బీజడ్‌సీ) కోర్సులలో, హన్మకొండ బాలికల లా గురుకుల కళాశాలలో బీఏ ఎల్ఎల్‌బీ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఆయా కళాశాలలో అన్ని వసతి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ సెల్ నెం.9963185244, పాలకుర్తి 9989418015, ములుగు 9154102634, భూపాలపల్లి 8985638218, మహబూబాబాద్ 9966384839, హనుమకొండ లా కళాశాల 630967109 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

నెలరోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం కురిసిన అతి భారీవర్షానికి నష్టపోయిన పంటలను ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు కానీ వ్యవసాయ అధికారులు కానీ సర్వేచేయలేదని, ఆదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సోమారం ఎంపీటీసీ సరోజన, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, లూనావత్ మంగ నాయక్,రవీందర్, యాకయ్య రాములు పాల్గొన్నారు.

శశిధర్ రెడ్డికి లైఫ్‌అచివ్ మెంట్ అవార్డు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ లైఫ్ అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా శశిధర్ రెడ్డి విద్య రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా మనం ఫౌండేషన్ ఈ అవార్డును ప్రధానం చేశారు. కాగా తన సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి, సంస్థ సభ్యులకు శశిధర్ రెడ్డి కతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.

11న ఆశా వర్కర్ల ఛలో హైదరాబాద్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 11వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎల్కతుర్తి, గోపాల్‌పూర్ పిహెచ్‌సీల ముందు ఆశ వర్కర్లు మంగళవారం ధర్నా చేసి మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఫిక్స్ వేతనం ఇవ్వాలని సిఐటియు జిందాబాద్ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి అంటూ ఆశా వర్కర్లు నినాదాలు చేశారు. ఆశా వర్కర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని అన్నారు. గత 18 సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్న ఆశలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆశా యూనియన్ నాయకులు కే కల్పన, పద్మ, రజిత, సునీత, నీరజ, సంధ్య, సుకన్య సునంద, పులిలి, జ్యోతి ,రజిని, లతోపాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బొడ్రాయి కమిటీ అధ్యక్షునిగా కుమార్

నవతెలంగాణ-కాశీబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ బొడ్రాయి కమిటీ అధ్యక్షునిగా ఆర్మూర్ కుమార్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొల్లం రవి, ఓర్సు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కొత్తపెల్లి యాదగిరి కార్యదర్శిగా ల్యాగల బిక్షపతి, కోశాధికారులుగా పల్లెపాటి రమేష్ రెడ్డి, కోటరాజు ఆర్గనైజర్ గా కొల్లోజు భరత్, కమలాకర్ రెడ్డి సలహాదారులుగా రాపాక ఆనంద చారి, అబ్బరబోయిన కుమారస్వామి కార్యవర్గ సభ్యులుగా సాంబయ్య, కిషన్, కుమార్, రాజేశ్వరరావు, సుదర్శన్, కష్ణ, సమ్మయ్య లను ఎన్నుకున్నారు.

సమాజంలో గురువులపాత్ర ఉన్నతమైనది

వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ




నవతెలంగాణ-వర్ధన్నపేట

సమాజంలో గురువులపాత్ర ఉన్నతమైనదని గురువులపై ప్రతి విద్యార్థి అంకితభావంతో ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్అంగొతు అరుణ సూచించారు. మంగళవారం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ తరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అరుణ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నతస్థాయిలో రాణించడానికి తల్లిదండ్రుల కృషి ఎంత ఉంటుందో గురువుల కృషి కూడా అంతే ఉంటుందని పేర్కొన్నారు. చదువు చెప్పే వారు మాత్రమే గురువులు కాదని, సన్మార్గంలో నడిపించే ప్రతి ఒక్కరూ గురువులేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్నిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జలంధర్ రెడ్డి, కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, తుమ్మల రవీందర్, పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు అడుప సురేందర్, సాదు రమేష్, ఇక్బాల్, మూర్తి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ కొండేటి శ్రీనివాస్, డివిజన్ నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల వర్గీకరణ పోరాటానికి మద్దతు తెలపాలి

నవతెలంగాణ- హన్మకొండ

ఎస్సీల వర్గీకరణ కోసం 29 ఏళ్లగా జరుగుతున్న పోరాటానికి మద్దతు తెలపాలని మంగళవారం బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ కు మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డిలను ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 29 ఏళ్లగా ఉద్యమిస్తున్న మాదిగలకు ప్రతి పార్టీ మద్దతు ఇస్తున్న కానీ వర్గిరణ జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 18 తేదినుండి మొదలయ్యే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టి వర్గీకరణ చేసేలా ఒత్తిడి తేవడం కోసం అన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతు ఇవ్వాలని మరియు తమ పార్టీ ఎంపీ లతో పార్లమెంట్లో మాట్లాడేలా అధ్యక్షులు చొరవ చూపేలా ఒత్తిడి తేవాలనీ పార్టీల జిల్లా అధ్యక్షులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేల్పుల సూరన్న మున్నూరు కాపు,ఎం ఎస్ పి జాతీయ నాయకులు ,జన్ను దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,గద్దల సుకుమార్ మాదిగ, జిల్లా అధ్యక్షులు, గంగరపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ , మంద చిన్న రాజు మాదిగ,బొడ్డు శాంతి సాగర్ మాదిగ ,చేతాళ్ళ శివ మాదిగ,షణిగరపు రవీందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఐడియల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





నవతెలంగాణ-హన్మకొండ

హన్మకొండ జులైవాడలోని ఐడియల్ స్కూల్‌లో మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్కజీ పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ వసుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఐడియల్ స్కూల్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఐడియల్‌లో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేసానని, యాజమాన్యం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కుటుంబసభ్యులలాగా చూస్తారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్‌ఇక్బాల్ మొహియుద్దీన్ మాట్లాడుతూ అన్ని వృత్తులలో కన్నా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ సర్వరాజుద్దీన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే మాటలు ఆచరించి ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. పాఠశాల వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ షుజావుద్దీన్ ఫెరోజ్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికి తల్లి మొదటి గురువని, తల్లిదండ్రుల మాట వినాలని, గురువులను గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలనా దినోత్సవంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను భోధించారు. విజేతలను యాజమాన్యం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నాజియా మేడమ్, ఫహీమ్దా, ఉపా ధ్యాయులు ఖాజాపాషా, స్వామి, ప్రవీణ్, జగదీష్, దేవేందర్,వెంకటేష్ పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని మంత్రి ఎర్రబెల్లికి వినతి



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ సమగ్రశిక్ష హన్మకొండ, వరంగల్ జిల్లాల కాం ట్రాక్ట్ ఉద్యోగులు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావుకి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు మినిమం టైమ్‌స్కేలు వర్తింపచేయాలని మంగళవారం వినతిపత్రం అందజేసారు. పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి, అప్పటి వరకు మినిమం టైంస్కేల్ అమలు చేయాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ తమగోడును ఆలకించాలని మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 16 న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు డైరెక్టరేట్ అఫ్ స్కూలు ఎడ్యుకేషన్ ముట్టడి తో పాటు హన్మకొండ, వరంగల్ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యములో రిలే నిరాహారదీక్ష, నిరసన ఉద్యమం గత 20 రోజులుగా జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్నారు. వర్షాన్ని లెక్కచేయకుండా వినూత్న రీతిలో కోయ దొరలవేషంలో సీఎం కేసీఆర్ తమగోడును ఆలకించాలనినిరసన తెలిపారు. దీక్షాశిబిరంలోనే మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల సమర్పించి ఉపాధ్యాయదినోత్సవం ఘణంగా నిర్వహించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘ హన్మకొండ, వరంగల్ జిల్లాల జాక్ నాయకులు కనకయ్య, రాజు, శశిధర్, శ్రీదర్ గౌడ్ , మొగిలిచెర్ల శ్రీనివాస్, షఫి, రాంప్రసాద్, సుద్దాల ఆనందం, ఎం శ్రీనివాస్, స్వాతి, మనోజ, ఉమ, పబ్బురాజు, హిమాసాగర్, శ్రీకాంత్, రవికుమార్ తదితర నాయకులు, జిల్లాలలోని అన్ని మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం || సెప్టెంబర్ 06, 2023 || www.navatelangana.com

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరేషన్ చేయండి

బీఆర్టీయూజీడబ్ల్యుఎంసీ అధ్యక్షులు నందమూరి రాజేష్ ఖన్న

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నం తెలంగాణ సాధన పోరాటంలో కరోనా సమయంలో ప్రాణాలను అడ్డంపెట్టి మేము సైతం పోరాటం చేశాం ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటా గడప గడప తిరుగుతూ ప్రజలకు అవగాహన తెలియజేసే కార్మికులు మా మున్సిపల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రెగ్యులరేషన్ (పర్మినెంట్) చేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ వారిని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ గార్లను భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బి ఆర్ టి యు) హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రవి జి డబుల్ ఎంసీ అధ్యక్షులు నద్దునూరి రాజేష్ ఖన్నా డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పడాల రామ్మూర్తి మేకల సమ్మయ్యలెల్లెళ్ళ కిరణ్ బొక్క రాజేష్ సాంబరాజు శ్రీనివాస్ దడిగల రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని నర్సక్కపల్లికి చెందిన గోరంటల రాకేష్ సోమవారం రాత్రి అకాల మరణం చెందగా కాంగ్రెస్ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అదేశాల మేరకు గోరంటల రాకేష్ భౌతికాయానికి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందిచారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రాల సాంబ రెడ్డి, మండల కోశాదికారి తలగంప్ప రాజు, డాక్టర్ శంకరయ్య, సీనియర్ నాయకులు బుర్ర సురేందర్ గౌడ్, తిప్పర్తి తిరుపతి రెడ్డి, రంజిత్, ముంజ విజేందర్ గౌడ్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోల్, చౌటుపర్తి గ్రామాల నుండి 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపి పార్టీలో చేరగా పరకాల మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి, బిజెపి నాయకులు డాక్టర్ కాళి ప్రసాద్ వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్న, నడికుడా మండల అధ్యక్షులు గోగులరాజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనెల కోటేశ్వర్, సర్వాపురం ఉపసర్పంచ్ దండు సురేష్, భూత్ అధ్యక్షులు గూడెం పోశాలు, వైద్యుల సమ్మిరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జి మార్త అనిల్, బిజెపి నాయకులు దుబాసి వెంకటస్వామి, బీజేవైఎం నాయకులు దివాకర్, సుధీర్, సల్పలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా లలిత

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు లలిత జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఉత్తమ తెలుగు సబ్జెక్ట్ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీలో మంగళవారం జరిగిన సన్మాన కార్యక్రమంలో సంక్షేమ పాఠశాలల సెక్రెటరీ నవీన్ నికోలస్ శాలువతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందించారు. తెలుగు సబ్జెక్టు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న లలితను పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలంలోని నర్సక్కపల్లిలో సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి యాదవులకు 12 యూనిట్లు గొర్రెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగుర్ల ధర్మారావు, పాడి చంద్రా రెడ్డి, తాళ్లపల్లి రమేష్, మల్లేష్, జుంకా జువ్వ తిరుపతి యాదవ్, బాసిక నాగరాజు, సాంబయ్య, పోతబోయిన తిరుపతి యాదవ్, కష్టాకర్, సింగబోయిన బొంద్యాలు, ఆవుల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు శివాని పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-నర్సంపేట



జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు శివాని పబ్లిక్ స్కూల్(గీతాంజలి గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్) విద్యార్థులు ఎంపికయ్యారు. కిందటి నెల 26,27 తేదీల్లో మండలంలోని శివాని పబ్లిక్ స్కూల్ ఆవరణంలో టార్గెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 4వ సబ్ జూనియర్స్ టార్గెట్ బాల్ పోటీల్లో వరంగల్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభను కనపర్చారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో మిక్స్‌డ్ విభాగంలో ప్రథమ బహుమతి గెలిచిన శివాని పబ్లిక్ స్కూల్ విద్యార్థులు భూక్య సునిల్, వాంకుడోతు సాయి చరణ్ జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికైయ్యారు. విద్యార్థులను గీతాంజలి గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ కంభంపాటి ప్రతాప్, శ్రీరామ్ కిరణ్, బాలాజీ, సాయి విశ్వనాథ్, రామకృష్ణ, గంధం స్వాతి, దేవేందర్, రాహుల్, ప్రిన్సిపాల్ మొలుగూరి సురేందర్ అభిందించారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 2వ తేది నుంచి 5 వరకు మహారాష్ట్రలోని షిరిడీలో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు యాట రవి కుమార్, పుల్లూరి సుమన్, అక్కెల్లి రాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజన్నపై అసత్య ప్రచారాలు చేయొద్దు

టీఎంహెచ్ఛీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టే పద్మయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజన్న పై అసత్య ప్రచారాలు చేయవద్దని తెలంగాణ రాష్ట్ర మాది హక్కుల దండోరా ఉపాధ్యక్షులు కొట్టేపద్మయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. హనుమకొండ జిల్లా నయీమ్ నగర్ లో ప్రెసిడెంట్ దాబాలో మాదిగ చమార్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో మాదిగ మేధావుల సదస్సు సోమవారం ఈనెల 4న నిర్వహించారని ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల మాదిగ మేధావులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఇందుకు కొందరు కావాల్సి కొని పని కట్టుకొని సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు పార్టీ మారినట్లు సోషల్ మీడియా గ్రూపుల్లో వేయడం జరుగుతుందని ఇట్టి సంఘటనను మా సంఘం పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.

ప్రాంతీయ అభ్యర్థిగా ఆశీర్వదించండి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గడ పగడపకు బీజేపీ, ఇంటింటికి ప్రజా ఆశీర్వాద యాత్రలో కేసముద్రం మండలంలో కాట్రపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభించారు. కాట్రపల్లి శివారు జిల్లెల్లగడ్డ తండా భవాని గడ్డ తండా, శివశంకర పురంతండాలో ఇంటింటికి ప్రచారం చేస్తూ అర్పణపెల్లికృష్ణాపురం తండాలో చేపట్టారు. యాత్రలో జిల్లెల్ల తండాలో పలు పార్టీల నుండి 50 మంది కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొదిల్లా నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు వెంక టేశ్వర్లు, మాధవపెద్ది శశివర్ధన్ రెడ్డి, గాంతి వెంకటరెడ్డి,రామడుగు వెంకటాచారి, పాల్వాయి రేవంత్ రెడ్డి, సిద్దార్థరెడ్డి, వేముల సతీష్‌రెడ్డి, జమ్ముల గోపాల్‌రెడ్డి, కొండపల్లి మహేందర్‌రెడ్డి, గొట్టే వెంకన్న, రాజకుమార్, మల్యాల రాములు, ఎలబోయిన కరుణాకర్, విజేందర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యుత్ షాక్‌తో మహబూబాబాద్ పట్టణంలోని గిరిప్రసాద్‌నగర్ కాలనీకి చెందిన గాడిదల జ్యోతి (38) మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం నెల కొంది. తన ఇంటి ముందు ఉన్న బట్టలు ఆరవేసేతీగ వ ద్దకు వెళ్లిముట్టుకోగా విద్యుత్‌షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. జ్యోతికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు కోరారు. పోలీసుస్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూమండలపరిధిలోని నమోదైన కేసులకు సంబంధించినవారు,వరంగల్ జిల్లా న్యాయస్థానంలో ఈనెల 9న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ కు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు భూతగాదా కేసులు, చిట్‌ఫండ్ కేసులు, రోడ్డు ప్రమాద కేసులు, ఏక్సైజ్ కేసులు, వివాహ, కుటుంబ తగాదాల కేసులు, ట్రాఫిక్ ఈ చాలన్ కేసులతో పాటు ఇతర రాజీపడదగు కేసులను కక్షిదారులు రాజీమార్గంలో తమ సివిల్, క్రిమినల్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలన్నారు. డ్రంకన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ పాల్పడిన కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా వేగంగా పరిష్కరించుకోవచ్చనితెలిపారు.అలాగే మద్యం సేవించిన వాహనం నడిపిన కేసుల్లో సదరు వాహనదారుడు ఆధార్ కార్డు జిరాక్స్, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపి కేసుల్లో వాహనదారుడు ఆధార్ కార్డుతో పాటు, మీ సేవలో లైసెన్స్ కోరకు దరఖాస్తు చేసుకున్న రశీదు, మైనర్ డ్రైవింగ్ కేసుల్లో వున్నవారు జనన దవీకరణ పత్రం, పదవ తరగతి మెమోలతో కోర్టుకు రావల్సి వుంటుందని ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి : నాయిని



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి చెందుతుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 31 వ డివిజన్ లో (న్యూ శాయంపేట్) ఇందిరా గాంధీ బొమ్మ దగ్గరి నుండి ప్రారంభమై గొల్లవాడ, పద్మశాలివాడ, గాంధీ స్ట్రీట్, రైల్వే గేటు, వేల్పుల వాడ, బొడ్రాయి మీదుగా సాగి ఎస్.సి. కాలని వద్ద ముగిసింది. ఈ సందర్భంగా కాలని వాసులతో మాట్లడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివద్ధి జరుగుతుంది స్పష్టం చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో న్యూ శాయంపేటలో ఎస్సీలకు ఇచ్చిన భూమి పట్టాలను లాక్కోవడం జరిగిందని ఇంతవరకు ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని చెప్పారు.వద్దాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లకు అప్లికేషన్లు పెట్టి సంవత్సరాలు గడుస్తున్న వారి చెప్పులు అరుగుతున్నాయి కాని పెన్షన్లు రావట్లేదని వాపోయారు. మున్సిపల్ అధికారులు సరిగా పట్టించుకోకపోవడం వాళ్ళ ఇక్కడ శానిటేషన్ వ్యవస్థ సరిగా లేదు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త మురుగు నీరు రోడ్లపై వచ్చి అస్తవ్యస్తంగా తయారయిందని అన్నారు. పాదయాత్ర మధ్యలో సీఐటీయూ నాయకులు ఇక్కడ స్థానికంగా ఉన్న వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మరియు ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం భూకబ్జాలకు మారు పేరుగా తయారయింది. అంటే అధికార పార్టీ నాయకులు ఏవిధంగా దోచుకుంటున్నారో అర్థం చేసుకోవాలని అన్నారు.పట్టణ ప్రగతి కార్యక్రమంలో మరియు ప్రజలతో ముఖా ముఖి కార్యక్రమం పెట్టి ఎన్ని సమస్యలను పరిష్కరించారో చెప్పమనండి ? వాటిపై శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. ఇక్కడి ఎంఎల్ఏకి ముందు చూపు లేదని, కేవలం పేపర్ ల ప్రకటనలకే పరిమితం అయ్యారు వీరు మాటలకే కానీ చేతలకు కాదు, ప్రజా సంక్షేమం కోసం ఏమి చేయడం లేదని అన్నారు.వీళ్లకు పర్ సెంటజీ ల మీద ఉన్న ఇంట్రస్ట్ అభివద్ధి పై లేదని కాంగ్రెస్ పార్టీలో నన్ను అణగదొక్కాలనే ఉద్దేశంతో ప్రశ్నిచే గొంతుకను అడ్డుకునేందుకు, ప్రతిపక్షం లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఎం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ నన్ను ధైర్యంగా ఎదుర్కొనలేక కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఒకరిద్దరు కాంగ్రెస్ పార్టీ కోవర్టులతో కలిసి నాపై దుష్ప్రచారం చేస్తున్నాడని.ఎన్నికలు సమీపిస్తున్న వేల నన్ను ధైర్యంగా ఎదుర్కొనలేక నా క్యారెక్టర్ అషాషినేషన్ చేయడానికి మాజీ రౌడి షీటర్ అనిల్ తో కలిసి నాపై పోస్టర్లు వేయిస్తున్నాడని ఆరోపించారు.నాపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు, కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్, డివిజన్ మాజీ అధ్యక్షుడు సత్తు రమేష్, డివిజన్ బిసి సెల్ నాయకుల కలవచర్ల కష్ణ, వెల్దండి రమేష్, ఎస్ సి సెల్ నాయకుడు పి. ప్రశాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిండి రమేష్, మహిళా అధ్యక్షురాలు ఏ. రమణి, నాయకులు బి. మురళి, గంద్రాతి యాదగిరి, వేల్పుల మహేష్, గాడిపల్లి మహేష్, నర్మెట్ట రాజు, ప్రవీణ్, రాజేష్, జిల్లా నాయకులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మైనారిటీ అధ్యక్షుడు మిర్జా అజీజుల్లా బేగ్, కూర వెంకట్, గుంటి స్వప్న, రహీమున్నిసా బేగం, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సబ్సిడీ యాంత్రీకరణ పరికరాలకై దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నర్సంపేట

వ్యవసాయ సబ్సిడీ యాంత్రీకరణ పరికరాలకై రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏడీఏ టీ.శ్రీనివాసరావు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకర-2023 కింద నియోజకవర్గానికి ప్రత్యేకంగారూ.75కోట్ల విలువ జేసే యూనిట్‌లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందులో 50 శాతం సబ్సిడీ కింద రూ.37.50 కోట్లతో వివిధ రకాలైన వ్యవసాయ యంత్ర పరికరాలు, పని ముట్లకై రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆయక్లస్టర్‌ల రైతువేదికల వద్ద ఏఈవోలు లేదా ఏవోలను సంప్రదించి, కావలసిన వ్యవసాయ పరికరాలు, యం త్రాల వివరాలతో ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం (రెవెన్యూ, పోడు పట్టా), రైతు పాస్ పోర్టు



సైజ్ ఫోటోతో జతచేసి దరఖాస్తుతో అందజేయాలని తెలిపారు. రూ.1లక్షలకు మించి ఖరీదు ఎక్కువగా ఉన్నటు వంటి వ్యవసాయ పరికరాలు, యంత్రాలకు రూ.50వేల సబ్సిడీ,రూ.లక్షలోపు ఖరీదు కలిగిన యంత్రాలకు 50శాతం సబ్సిడీ అందజేస్తామన్నారు.ఇందుకోసం ఇందుకు సంబంధించి 50శాతం వాటా తనంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నర్సంపేట, నెక్కొండ, నల్లబెల్లి బ్రాంచ్‌లలో ఎలాంటి అదనపు రుసుము లేకుండావోచర్‌తో చెల్లించాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.

సెప్టెంబర్ 11న ఆశా వర్కర్ల ఛలో హైదరాబాద్

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 11వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని హసన్‌పర్తి, సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు ఆశావర్కర్లు మంగళవారం ధర్నా చేశారు. ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిందాబాద్ అంటూ ఆశా వర్కర్లు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్న ఆశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారన్నారు. వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వారికి కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి ఐదు జతల యూనిఫారాలు వారికి ఇవ్వాలని, 32 రకాల రిజిస్టర్‌లను ప్రభుత్వమే ముద్రించి పంపిణీ చేయాలని ఈ సందర్భంగా రమేష్ డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ఇచ్చినటువంటి అలవెన్స్ ప్రతినెల ఇవ్వాలని కోరారు. పారితోషికం లేని పనులను ఆశాలతో చేయించరాదని, ఆశా వర్కర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఆశా యూనియన్ నాయకులు సిహెచ్.రాజేశ్వరి, కే.సరిత, డి.నవమణి, సునీత, పి.సరిత, రజిత, సుమలత, పి.విజయ, సిహెచ్.అరుణ, ఎం.ఇందిరా, జె.సుజాత, స్వప్నలతోపాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే : ఐహెచ్ఎస్ డైరెక్టర్ అజ్మీర రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని ఇండియన్ హైస్కూల్ డైరెక్టర్ అజ్మీర రమేష్ అన్నారు. మండలంలోని పెంబర్తి ఇండియన్ హైస్కూల్‌లో మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ అజ్మీర రమేష్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వారి సేవలు సమాజ మార్గనిర్దేశానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఉపాధ్యాయుడు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. విద్యార్థులను ఉత్తమ సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయడంలో వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడేది ఉపాధ్యాయుడేనని అన్నారు. ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయు లను దైవంతో భావించి గౌరవించాలన్నారు. విద్యార్థి క్రమశిక్షణతో పాటు సంస్కారం అలవాటు చేసుకోవాలన్నారు. సంస్కారాన్ని మించిన విద్య మరోటి లేదన్నారు.



చదువుతో పాటు విద్యార్థికి సంస్కారం ఉంటేనే సమాజంలో గొప్ప అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, అకౌంటెంట్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు : కాంగ్రెస్

నవతెలంగాణ-ఐనవోలు

గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని, నాయకులను నమ్మే పరిస్థితుల్లో లేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ అన్నారు. మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో లేని జీవం లేని ఒక ప్రణాళిక లేని అతీగతి లేని పథకాలైన దళిత బంధు,బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలను ప్రారంభించి మండలానికి ఐదారుగురికి బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారి పేర్లు ఎంపిక చేశారు. పేద, నిరుపేద ప్రజలను పక్కకు పెట్టి ఓట్ల ముందు దళితులను మోసం చేయడానికి వారి పేర్లను కాగితాల కే పరిమితం చేసే విధంగా రూపకల్పనలు చేసి పేపర్లలో దళితుల పేర్లు చూయించి వారితో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కాలని దురాశలో ఉన్న దళిత ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ని గ్రామాలలోకి వస్తే తరిమి వెళ్ళగొట్టాలని అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా చట్టబద్ధంగా అమలు చేయాల్సిన కార్పొరేషన్ నిధులను 10 సంవత్సరాలుగా దారి మళ్లించి ఓట్ల ముందు బీసీల ఆత్మగౌరవాన్ని ఆత్మభిమానాన్ని పేపర్లలో పేర్లుచూయించి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు. 2006 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీలకతీతంగా ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించి వర్క్ ఇన్స్పెక్టర్ మొదలుకొని ప్రాజెక్టు డైరెక్టర్ వరకు గృహ నిర్మాణ లబ్దిదారులను వత్తిడి చేసి నిర్మాణం పూర్తి చేసేవరకు 3సంవత్సరాల సమయం పట్టింది. మరి బిఆర్ఎస్ ప్రభుత్వం మూడు నెలల్లో వర్క్ ఇన్స్పెక్టర్ నుండి ప్రాజెక్టు డైరెక్టర్ వరకు అధికారులు లేకుండా ప్రొసీడింగులు ఇచ్చి 3నెలల వ్యవధిలో అద్భుతాలు సష్టించి ఇండ్లు నిర్మించి ఇస్తామంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, నాయకులను, ప్రజాప్రతినిధులను నమ్మి ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. ప్రజలు ఇకనైనా మేల్కొని పారాదర్శిక పాలనను అందించిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి ,అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ రహీమ్ పాషా, మండల కిసాన్ అధ్యక్షులు గ్యాదరి భాస్కర్ మండల నాయకులు తాళ్లపల్లి వెంకటరమణగౌడ్, బోల్లేపల్లి సంపత్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పైండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : ఏసీపీ

నవతెలంగాణ-హసన్‌పర్తి



నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ అన్నారు. గ్రేటర్ 2వ డివిజన్ పరిధి వంగపహాడ్‌లో అమ్మమైటీ హోప్స్‌వారి ఆధ్వర్యంలో ఉమెన్ ఎంప్లాయిమెంట్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యవసనాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. యువత తోనే సమాజంలో మార్పు సాధ్యమన్నారు. దేశానికి యువత వెన్నుముకలాంటి వారని వారు సమసమాజస్థాపనలో భాగస్వాములై పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ మైటీ హెూప్స్ చైర్మెన్ గుండెల్లి సుహాసిని, వంగపహాడ్ పీఏసీఎస్ చైర్మెన్ మేరుగు రాజేష్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతం శ్రీనివాస్, 2వ డివిజన్ అధ్యక్షుడు జంగ కుమార్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని వెంకటేష్, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు ముస్కు దేవేందర్, సిలువేరు శ్యాం, పసుల సంసన్, దోమ రమేష్, రవికిరణ్ పాల్గొన్నారు.

తాళ్ల పద్మావతి ఒలింపియాడ్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట సోమిడిలోని తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో హాజరై వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు అవగాహన పెంపొందించ టానికి అవసరమైన అన్ని కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా విద్యార్థులు కృష్ణ గోపికల వేషధారణలో ముత్యాలుచేసి, ఉట్టి కొట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ తాళ్లవంశీ, చైతన్య, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేలు, ప్రిన్సిపాల్ అఫ్జలున్నీసా, సతీష్, మహేందర్ రెడ్డి, భాగ్య లక్ష్మి, రాకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదవులను రారాజులు చేసేందుకే గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూర్



యాదవ కులస్తులను రారాజులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేస్తుందని జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు గౌడ్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో యాదవ కులస్తులకు 24 యూనిట్ల గొర్రెలను జడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సావురే కమల రాజేశ్వరరావు పంపిణీ చేశారు. అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని యాదవ కులస్తులను ఆర్థికంగా అభివద్ధి చేయడంతో పాటు ఉపాధిని కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం గొర్రెలను ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని యాదవు కులస్తులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి,పశు వైద్యాధికారి ధర్మనాయక్,యాదవ సంఘం అధ్యక్షులు నాగనబోయిన సాంబయ్య, యాదవ కులస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనతోనే తెలంగాణ సుభిక్షం

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాంగ్రెస్ పాలనతోనే తెలంగాణ సుభిక్షమని కాంగ్రెస్ నాయకుడు కేఆర్. నాగరాజు అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేటలో డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సంద్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి వచ్చే ఎన్నికల్లో అధికారాన్ని బహుమతిగా ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గడపగడపకు తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణచందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీపతి జంపయ్య, 65వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలేపాక అశోక్, దేవన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపతి మల్లేష్, గ్రామ ఉపాధ్యక్షుడు చుంచు సరేష్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి చేరాలు, యాదవ కుల సంఘ పెద్దమనిషి శ్రీపతి కొమరయ్య గ్రామ ఎస్సీ సెల్ యూత్ నాయకుడు మేకల అరుణ్, గ్రామ కమిటీ నాయకులు రవికుమార్, శ్రీను, కోడూరి రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో గురువుల పాత్ర కీలకం

మాతృశ్రీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-హసన్‌పర్తి



సమాజంలో గురువుల పాత్ర కీలకమని మాతృశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్ అన్నారు. భీమారం మాతృశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి.రజనీరెడ్డి అధ్యక్షతన గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపన్యాసకులు డాక్టర్ సర్వేపల్లి రాధక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీలు గురువులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ గురువు సమాజ మార్గ నిర్దేశకుడని అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు గురువులు నిరంతరం కృషి చేసి వారి అభ్యున్నతికి పాటుపడాలన్నారు.గురుశిష్యుల మధ్య నిరంతర సమన్వయమే విజ్ఞాన సముపార్జనకు మూలమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సర్వేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, దేవెందర్‌రెడ్డి, సత్యం, ఓదేలు, కవిత, జ్యోతి, మమత, శివబిందు, శ్రీధరాచారి, సుదీర్, స్వామి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-కాజీపేట



రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని సరస్వతి నిలయంగా మారుస్తున్నారని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగల సరోజన కరుణాకర్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని మడికొండ ప్రభుత్వ పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా ఉత్తమ హెచ్ఎంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డుఅందుకున్న పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంధ్యారాణిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరస్వతీ నిలయం తెలంగాణ అని,తల్లిదండ్రులు పుట్టుకను ఇస్తే గురువులు లోకాన్ని చూపి స్తారు, రాష్ట్రం ఇప్పుడు విద్యారంగంలో ఎంతో ముందున్నదన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్ కుమార్,మెట్టుగుట్ట చేర్మైన్ దువ్వ నవీన్, వల్లెపు ఉపేందర్, కొలిపాక కుమార్ బాబు, బరిగల క్రిష్ణమూర్తి, పల్లపు కుమార్‌రాజ్, తూర్పాటి అబ్బసాయిలు, దేవేందర్, వెంకటస్వామి, అయిలయ్య , రాజు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారం ఆత్మహత్యాయత్నం నేరమే

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆత్మహత్యాయత్నం చట్ట ప్రకారం నేరమని ఇటువంటి ఘటనలకు పాల్పడి తమ జీవితాలను దుర్భరం చేసుకోవద్దని ఎస్సై సురేష్ అన్నారు. హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో రోజురోజు పెరుగుతున్న ఆత్మహత్యాయత్నాలతో పాటు ఆత్మహత్యలను దృష్టిలో పెట్టుకొని ఆయన యువతకు పలు సూచనలు చేశారు. సమాజంలో జీవించడానికి అనేకమైన మార్గాలున్నాయని కష్టపడి పనిచేస్తే సాధ్యంకానిది ఏది ఉండదన్నారు. సమస్యలు వచ్చినప్పుడే ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. మనోధైర్యాన్ని మించిన ఆస్తి మరొకటి లేదన్నారు. ప్రతి ఒక్కరు తమలో ఉన్న ఆత్మన్యూనతా భావాన్ని దూరం చేసుకొని సాధించగలనన్న నమ్మకంతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చన్నారు. అనంతరం కుటుంబ సమస్యలతో బాదపడుతున్న వారి కుటుంబాలకు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఆదేశాల మేరకు ఎస్సై సురేష్ కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మనోధైర్యాన్ని పెంచారు.